# వక్ఫ్ సవరణల బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర

ఢిల్లీ: వక్ఫ్ సవరణల బిల్లు- 2025 కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు.. శనివారం నుంచి చట్టంగా అమల్లోకి వచ్చింది. ఇటీవలే ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభలు ఆమోదం తెలిపాయి. బుధ, గురువారాల్లో లోక్‌సభ, రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. రెండు సభల్లో దాదాపు చెరో 12 గంటల చొప్పున బిల్లుపై చర్చ జరిగింది. అధికార, ప్రతిపక్షాలు బిల్లుపై సమగ్రంగా చర్చ జరిపాయి. ఈ బిల్లుకు లోక్‌సభలో 288 మంది అనుకూలం తెలుపగా, 232 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఇక రాజ్యసభలో 128 మంది మద్దతు తెలుపగా, 95 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేశారు. రెండు సభల్లోనూ ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయాయి. ఇరు సభల్లో చర్చల సందర్భంగా కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు చేశారు. బిల్లు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ బిల్లు తేకపోయి ఉంటే.. రాబోయే కాలంలో పార్లమెంట్ భవనం ఉన్న స్థలం కూడా వక్ఫ్‌దేనని పేర్కొనే ప్రమాదం ఉండేదని వెల్లడించారు. ఈ బిల్లుతో పేద, మహిళా ముస్లింలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భవిష్యత్తులో యూఎస్-యూరప్‌ల మధ్య సుంకాలు ఉండవు..! మస్క్ కీలక వ్యాఖ్యలు

ఇంటర్నెట్‌డెస్క్: చిన్నా, పెద్దా తేడా లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాల మోత మోగించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ట్రంప్ ఏర్పాటు చేసిన 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ' (డోజ్) శాఖ సారథి, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సుంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్తులో యూఎస్- యూరప్ దేశాల మధ్య జీరో సుంకాలు చూడాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇటలీ లీగ్ నాయకుడు మాటియో సాల్విని ఇంటర్వ్యూలో మస్క్ ఈ వ్యాఖ్యలు చేశారు.

ట్రంప్, మస్క్‌లకు వ్యతిరేకంగా 'హ్యాండ్సాఫ్'

'అమెరికా- యూరప్ దేశాల మధ్య భవిష్యత్తులో చాలా సన్నిహితమైన, బలమైన భాగస్వామ్యం ఏర్పడుతుంది. దీంతో ఇరుదేశాల మధ్య ఎలాంటి సుంకాలు ఉండవని ఆశిస్తున్నా' అని మస్క్ వ్యాఖ్యానించారు. ట్రంప్ ఇటలీతో సహా ఇతర యూరోపియన్ యూనియన్ దేశాలకు 20 శాతం టారిఫ్ లు ప్రకటించారు. ఈ సుంకాలపై ఇటలీ ప్రధాని జార్జియా మెలోని స్పందిస్తూ.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటామని ఇప్పటికే తెలిపారు. అమెరికా ప్రభుత్వంతో సుంకాలపై చర్చలు కోరుకుంటున్నట్లు ఆ దేశ ఆర్థిక మంత్రి జియాన్ కార్లో గియోర్గెట్టి తెలిపారు. ప్రతీకార సుంకం విధించబోమన్నారు. ఇక, మస్క్, మెలోనీల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటీవల మస్క్ తమ దేశ రాజకీయాల్లో జోక్యం చేసుకుంటున్నారని నార్వే, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాధినేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే, వీటిని మెలోని ఖండిస్తూ.. మస్క్‌కు మద్దతుగా నిలిచారు. మస్క్ లెఫ్ట్ వింగ్ కాకపోవడం వల్లే ఆ దేశాలన్నీ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయన్నారు.

## శ్రీలంక నుంచి తిరిగొస్తుండగా రామసేతు దర్శన భాగ్యం కలిగింది: ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ శ్రీలంక పర్యటన ముగించుకుని, తమిళనాడు వచ్చి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీలంక నుంచి ప్రత్యేక విమానంలో భారత్ చేరుకున్న ఆయన ఓ వీడియో పంచుకున్నారు. విమానంలో వస్తూ సముద్రంలోని రామసేతును చూశానని వెల్లడించారు. కొద్దిసేపటి క్రితం శ్రీలంక నుంచి తిరిగి వస్తుండగా... రామసేతు దర్శనం చేసుకునే అదృష్టం కలిగిందని తెలిపారు. దైవికంగా, యాదృచ్ఛికంగా... అయోధ్యలో బాలరాముడికి సూర్య తిలకం జరుగుతున్న సమయంలోనే ఇది చోటుచేసుకుందని వివరించారు. ఈ రెండింటి దర్శనం చేసుకునే అదృష్టం తనకు లభించిందని హర్షం వ్యక్తం చేశారు. శ్రీరాముడు మనందరినీ ఐక్యం చేసే శక్తి... ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ మనపై ఉండాలి అని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

## 'పాలమూరు' తొలి విడత పనులు పూర్తి చేయాలి

హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం తొలి దశను ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుని వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. ప్రాజెక్టులో భాగమైన నార్లాపూర్ (6.40టీఎంసీలు), ఏదుల (6.55 టీఎంసీలు), వట్టెం (16.7 టీఎంసీలు), కరివేన (19 టీఎంసీ లు) రిజర్వాయర్‌ల పనులు పూర్తి చేసి డిసెంబర్ నాటికి 50 టీఎంసీల కృష్ణా జలాలను నిల్వ చేసుకునేందుకు సర్వం సిద్ధం చేయా లని ఆదేశించారు. ప్యాకేజీ-3 కింద నార్లాపూర్-ఏదుల రిజర్వాయర్ల మధ్య కాల్వల పనులను తక్షణమే ప్రారంభించి అక్టోబర్‌లోగా పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల శాఖపై శనివారం ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రియదర్శిని జూరాల జలాశయంలో పూడికను తొలగించి నిల్వ సామర్థ్యాన్ని 12 టీఎంసీలకు పునరుద్ధరించాలని ఆదేశించారు.

సెక్రటరీ ఇంటికి వెళ్లి సంతకం చేయించండి

సీతారామ ఎత్తిపోతల పథకం-సీతమ్మసాగర్ బహుళార్థక సాధక ప్రాజెక్టు అంచనా వ్యయం సవరణకు పరిపాలనాపర అనుమతులతో తక్షణమే జీవో జారీ చేయండి'అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమీక్షలో ఆదేశించారు. నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జాకి ఫోన్ చేసి ఈ విషయాన్ని తెలిపేందుకు అధికారులు ప్రయత్నించగా, ఆయన స్పందించలేదు. సెక్రటరీ ఫోన్ ఎత్తడం లేదని అధికారులు చెప్పగా.. సెక్రటరీ ఇంటికి వెళ్లి ఫైల్‌పై సంతకం చేయించి జీవో ఇవ్వాలని ఉత్తమ్ ఆదేశించినట్టు తెలిసింది. శనివారం సెలవు కావడంతో సమావేశానికి సెక్రటరీ రాలేకపోయారని సమాచారం. భద్రాచలం పర్యటనలో సీతారామ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ సమీక్ష చేసే అవకాశం ఉంది. ఇన్‌లెట్‌వైపు నుంచే బ్లాస్టింగ్:శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం ఇన్‌లెట్‌వైపు నుంచి మాత్రమే డ్రిల్లింగ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకాలకు అనుమతిస్తామని, మన్నెవారిపల్లి (అచ్చంపేట) వద్ద ఉన్న అవుట్‌లెట్ వైపు నుంచి ఎట్టి పరిస్థితిలో అనుమతించబోమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. సొరంగాన్ని రెండు వైపుల నుంచి డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకాలు జరిపేందుకు అనుమతించాలని నిర్మాణ సంస్థ జయప్రకాశ్ అసోసియేట్స్ చేసిన విజ్ఞప్తిని మంత్రి తోసిపుచ్చారు. ఇన్‌లెట్ వైపు నుంచి టీబీఎంతో సొరంగంలో తవ్వకాలు జరుపుతుంటే పైకప్పుకూలి 8 మంది కూలీలు గల్లంతైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇన్‌లెట్‌వైపు నుంచే డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ విధానంలో తవ్వకాలకు అనుమతిస్తున్నట్టు మంత్రి స్పష్టం చేశారు.

## వాయుసేన, పౌర విమానయాన సేవలకు సిద్ధంగా ఆదిలాబాద్ విమానాశ్రయం

న్యూఢిల్లీ: ఆదిలాబాద్‌లో రక్షణశాఖకు సంబంధించిన వైమానిక విమానాశ్రయంలో పౌర విమానయాన సేవలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేసిన వినతికి రాజ్‌నాథ్‌సింగ్ లేఖ ద్వారా స్పందించారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో వాయుసేన శిక్షణ సంస్థను ఏర్పాటు చేయబోతున్నామని, దీంతోపాటు పౌర విమాన సేవల కోసం ఉమ్మడి కార్యాచరణ చేపట్టేందుకు సానుకూలంగా ఉన్నామని రాజ్‌నాథ్‌సింగ్ కిషన్‌రెడ్డికి రాసిన లేఖలో స్పష్టం చేశారు. కొంతకాలంగా స్థానిక ప్రజలు, నాయకుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను వ్యక్తిగతంగా కలిసి ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించిన భూములను ప్రజావసరాలకు వినియోగించుకునేలా చొరవ తీసుకోవాలని విన్నవించానని, దానికి ఆయన సానుకూలంగా స్పందించారని కిషన్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ విమానాశ్రయం ఏర్పాటుపై రాష్ట్రప్రభుత్వం సహకరిస్తే విమానయాన సేవలను ప్రారంభించేందుకు అవసరమైన ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారు. 2021లో నాటి పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు లేఖ రాసినప్పటికీ గత బీఆర్ఎస్ సర్కార్ నుంచి స్పందన కరువైందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఆదిలాబాద్‌లో గతంలోనే విమానాశ్రయం ఉండేది. దాన్ని సైనిక అవసరాల కోసం మాత్రమే వినియోగించేవారు. కాలక్రమేణా వివిధ కారణాలతో రక్షణశాఖ కార్యకలాపాలు కూడా ఆగిపోయాయి.

## నీటి వాటాలపై ఏపీతో గట్టిగా తేల్చుకునేందుకు సిద్ధమైన తెలంగాణ




హైదరాబాద్: కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌తో నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా దృష్టి సారించింది. ఏపీ తన వాటాకు మించి నీటిని వాడుకుంటుందనే ఆరోపణల నేపథ్యంలో, కృష్ణా ట్రిబ్యునల్‌లో గట్టిగా వాదనలు వినిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా చర్చలు జరిపారు. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో సుప్రీంకోర్టులో జరగనున్న విచారణలో తెలంగాణ తన వాదనను బలంగా వినిపించేందుకు వ్యూహాలు రచిస్తోంది. ఉమ్మడి రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా నీటి పంపకాల విషయంలో స్పష్టత రాకపోవడంతో, తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాపై ఏపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని తెలంగాణ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలోనే న్యాయపరంగా పోరాడి తమ హక్కులను కాపాడుకోవాలని తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ తన వాదనలతో ఏపీ వాదనలకు దీటుగా బదులిస్తారని తెలంగాణ ధీమాగా ఉంది.

# బదిలీల ఫైలుపై సీఎం సంతకం!



హైదరాబాద్: రాష్ట్రంలో 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ముందు బదిలీ అయిన తహసీల్దార్లు, ఎంపీడీవోలను తిరిగి పూర్వ స్థానాలకు పంపే ఫైలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతకం చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2023 ఆగస్టులో రాష్ట్రవ్యాప్తంగా సొంత జిల్లాల్లో, ఒకే జిల్లాలో 3 ఏళ్ల సర్వీసు పూర్తయిన తహసీల్దార్లను ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. అయితే ఎన్నికల తర్వాత తిరిగి అయితే ఎన్నికల తర్వాత తిరిగి పూర్వ స్థానాలకు బదిలీ చేసేవారు. ఈసారి మాత్రం 20 నెలలైనా బదిలీలు జరగకపోవడంతో తహ సీల్దార్లు మానసిక వేదనకు గురవుతున్నారు. ఇదే సమస్యతో కామారెడ్డి జిల్లాలో ఓ తహ సీల్దారు మరణించారు. దీంతో బదిలీల అంశంపై పలు దఫాలుగా రెవెన్యూ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, టీజీవో సంఘం అధ్యక్షుడు ఏలూరి. శ్రీనివాసరావులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించిన సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సంబంధిత ఫైలుపై సంతకం చేసినట్టు సమాచారం. ఎన్నికల బదిలీల్లో భాగంగా బదిలీ అయిన 26మంది డిప్యూటీ తహసీల్దార్లు కూడా పూర్వ జిల్లాలకు బదిలీకానున్నారు.

## ట్రంప్ టారిఫ్ వార్... కేంద్రమంత్రికి లేఖ రాసిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఈ క్రమంలో ఆయన నేడు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ కు లేఖ రాశారు. భారత్‌పై అమెరికా 27 శాతం సుంకం విధింపు కారణంగా దేశీయ ఆక్వా రైతులు నష్టపోతున్నారని తన లేఖలో పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వం విధిస్తున్న అధిక సుంకాలను తగ్గించాలని, తద్వారా ఆక్వా ఉత్పత్తులకు మినహాయింపు కల్పించాలని ఆయన ఆ లేఖలో కోరారు. అధిక టారిఫ్ ల వల్ల మన ఆర్డర్లను ఇతర దేశాలు రద్దు చేసుకుంటున్నాయని, దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోల్డ్ స్టోరేజిల్లో నిల్వ చేయడానికి కూడా స్థలం లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర జీడీపీలో మత్స్యరంగం ఒక ముఖ్యమైన భాగమని గుర్తు చేస్తూ, ఈ సంక్షోభ సమయంలో ఆక్వా రైతులకు అండగా ఉండాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఆక్వా రైతులు గందరగోళ పరిస్థితుల్లో ఉన్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చిన చంద్రబాబు, ఈ సమస్యను పరిష్కరించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రిస్‌డిప్లామ్ ఉత్పత్తిదారును ప్రశ్నించిన సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి



మన దేశంలో అందుబాటులో ఉంచే విషయమై సుప్రీంకోర్టు కీలక ప్రశ్న సంధించింది. పొరుగు దేశాలైన పాకిస్థాన్, చైనాలకు చౌక ధరకే సరఫరా చేయగలుగుతున్నప్పుడు భారత్‌లోనూ తక్కువ ధరకే ఔషధాన్ని అందుబాటులో ఉంచగలరా అని ఆరా తీసింది. ఈ విషయమై సమాధానం ఇవ్వాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్‌తో కూడిన త్రిసభ్య ధర్మాసనం...'రిస్‌డిప్లామ్' ఔషధ తయారీ సంస్థ 'హాఫ్‌మన్ లా రోష్'ను ఆదేశించింది. ఎస్ఎంఏ (గ్రూప్3) బాధితురాలు 24ఏళ్ల మహిళ తరఫున దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. పాకిస్థాన్, చైనా ప్రభుత్వాల జోక్యంతో తక్కువ ధరకే ఆ దేశాల్లో ఈ ఔషధాన్ని సంస్థ సరఫరా చేస్తోందని పిటిషనర్ తరఫు న్యాయవాది ఆనంద్ గ్రోవర్...ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. భారత ప్రభుత్వం కూడా ఔషధ సంస్థతో చర్చలు జరపాలని సూచించారు. జన్యుపరమైన రుగ్మతతో బాధపడుతున్న వారు మన దేశంలోనూ అధికంగా ఉన్నారనే విషయాన్ని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. తదుపరి విచారణను ఈ నెల 8వ తేదీకి వాయిదా వేసింది. సెబా (24) అనే మహిళకు ఎస్ఎంఏ వ్యాధి చికిత్సకు గాను రూ.18లక్షల విలువైన ఔషధాలను అందించాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన కేరళ హైకోర్టు ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానం ఫిబ్రవరి 24న స్టే విధించింది. ఈ నిలుపుదల ఉత్తర్వులు తదుపరి విచారణ తేదీ వరకు కొనసాగుతాయని సర్వోన్నత న్యాయస్థానం తాజాగా పేర్కొంది. ఇతర మార్గాల ద్వారా ఆర్థిక సహాయాన్ని పొందాలని, ధర తగ్గించాలనే అభ్యర్థనను ఔషధ తయారీ సంస్థకు పంపించాలని ధర్మాసనం సూచించింది.

## కలుషిత నీటితో పండించిన పంటల వల్ల కేన్సర్

మొదటి పేజి తరువాయి



భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) తాజా నివేదికలో హెచ్చ రించింది. మురికి కాలు వలు, కలుషిత చెరువుల సమీపంలో నివసించే వారిలో ఈ ముప్పు మరింత ఎక్కువగా ఉందని వెల్లడించింది. పారిశ్రామిక, మున్సిపల్ వ్యర్థాలతో కూడిన మురుగునీటిలో ఆర్సెనిక్, లెడ్, అల్యూమి నియం వంటి ప్రమాదకర భార లోహాలు అధిక స్థాయిల్లో ఉంటున్నాయని పేర్కొంది. మురుగునీటిలోని భార లోహాలు తాగునీటిని, వ్యవసాయానికి ఉపయోగించే నీటిని కూడా కలుషితం చేస్తున్నాయని.. ఈ నీటితో పండించిన పంటలు కూడా కేన్సర్ కారకాలుగా మారుతున్నాయని వివరించింది.

నివేదికలోని అంశాలు ఇలా..

ఐసీఎంఆర్ తాజా నివేదిక ప్రకారం చర్మ కేన్సర్, ఊపిరితిత్తుల కేన్సర్‌కు ఆర్సెనిక్ కారణం అవుతుండగా నాడీ వ్యవస్థను లెడ్ దెబ్బతీస్తూ కిడ్నీ సమస్యలను తెస్తోంది. అలాగే మూత్రపిండాలు, ఎముకలపై కాడ్మియం ప్రభావం చూపుతోంది. క్రోమియం కూడా కేన్సర్‌కు కారణమవుతోంది. అల్యూమినియం వంటి అధిక సాంద్రతగల లోహాలు కూడా శరీరంలో చేరి దీర్ఘకాలిక వ్యాధులకు దారితీస్తున్నట్లు పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. భారలోహాలు శరీర కణాలు, డీఎన్ఏను దెబ్బతీస్తున్నాయని.. దీనివల్ల కేన్సర్‌తోపాటు మూత్రపిండాల వైఫల్యం, నాడీ సమస్యలు, రక్తహీనత వంటి రోగాలు వస్తున్నాయని అంటున్నారు.

రాష్ట్ర జలాశయాలు కాలుష్యమయం

రాష్ట్రంలో పట్టణ వ్యర్థాలు, మురుగునీరంతా సమీపంలోని జలాశయాల్లోకే విడుదలవుతోంది. ఇప్పటికే మూసీ నది, హుస్సేన్ సాగర్ వంటి జలాశయాలు తీవ్ర కాలుష్యంతో కొట్టుమిట్టాడుతుండగా కృష్ణా, గోదావరి నదులకు కూడా ఈ బెడద తప్పడం లేదు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని లక్సెట్టిపేట, మంచిర్యాల, గోదావరిఖని, భద్రాచలం తదితర పట్టణాల నుంచి వచ్చే మురు గునీరంతా నేరుగా నదిలో కలుస్తోంది. అలాగే కరీంనగర్‌లోని మురుగునీరు ఎగువ భాగంలో గోదావరి ఉపనది మానేరులో కలుస్తుండగా దిగువన మానేరు కాలువల గుండా మళ్లీ గోదావరిలో కలుస్తోంది. మరోవైపు కృష్ణా పరీవాహక ప్రాంత పట్టణాల్లోని మురుగునీరు కూడా నదిలోకి చేరుతోంది.

# ఎన్నికలు ఏవైనా గులాబీ పార్టీదే గెలుపు



హైదరాబాద్: తెలంగాణ ప్రజలకు పాలేవో, నీళ్లేవో స్పష్టంగా తెలిసిందని.. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో అర్థం చేసుకున్నారని బీఆర్ఎస్ చీఫ్, మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో బీఆర్ఎసకు ఆదరణ పెరిగిందని, ఎన్నికలు ఏవైనా గులాబీ పార్టీదే గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టాలని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో శనివారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల పార్టీ నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలన్నారు. సభకు లక్షలాదిగా జనం తరలివస్తారని.. వారికి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. నల్లగొండ జిల్లాను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాను నిరంజన్‌రెడ్డి, ఖమ్మం జిల్లాను పువ్వాడ అజయ్ సమన్వయం చేసుకోవాలన్నారు. రజతోత్సవ సభ తర్వాత పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియ ప్రారంభిస్తామని, గ్రామ స్థాయి నుంచి కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. రైతుల కష్టాలపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాలు, అధికారమే పరమావధిగా పనిచేసే కాంగ్రెస్ నేతలు ప్రజల పాలిట శాపంగా మారారని మండిపడ్డారు. హెచ్‌సీయూ విషయంలో ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుబట్టారు. అధికారం చేతిలో ఉందని నోటికొచ్చినట్లు మాట్లాడి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే.. అటు న్యాయస్థానాలు, ఇటు సభ్య సమాజం తిప్పికొడుతుందన్నారు. హెచ్‌సీయూ ఉదంతాన్ని ప్రభుత్వం గుణపాఠంగా తీసుకోవాలని హితవు పలికారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పలువురు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల రెండో జాబితాకు సిద్ధం



మొదటి పేజి తరువాయి

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా రేవంత్ సర్కార్ దృష్టిసారించింది. ఈ క్రమంలో ఇప్పటికే గ్రామాల వారిగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే తొలి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 72వేల మంది లబ్ధిదారులను ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం రెండో విడత లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేస్తోంది. ఈ జాబితాను ఈ నెలాఖరులోగా ప్రకటించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రెండో విడతలో లబ్ధిదారుల ఎంపికపై అధికార యంత్రాంగం దృష్టిసారించింది. నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెప్పిన విషయం తెలిసిందే. ఈ మేరకు ప్రతీ గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక ఉండేలా జాబితా రూపకల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. లబ్ధిదారుల జాబితా ఎంపికలో ఎమ్మెల్యేల సూచనలను అధికారులు పరిగణలోకి తీసుకుంటున్నారు. రెండు విడుతల్లో కలిపి మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల మంది లబ్ధిదారులతో జాబితా రూపొందించి ఈ నెలాఖరులోగా లబ్ధిదారులను ప్రకటించటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జూన్‌లోగా తొలి విడత డబ్బులు విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## భద్రాచలంలో కమనీయంగా సీతారాముల కల్యాణం... పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



మొదటి పేజి తరువాయి

వేలాది భక్తుల సమక్షంలో సీతారాముల కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీసమేతంగా హాజరై సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మారుమోగింది. కాగా, భద్రాచలంలోని మిథిలా మైదానంలో సీతారాముల కల్యాణ వేడుకకు వేదికగా నిలిచింది. అభిజిత్ లగ్నంలో వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ శ్రీరామచంద్రమూర్తి సీతమ్మ మెడలో మాంగల్యధారణ చేశారు. ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు అన్నదానం, తాగునీరు, వైద్య సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఉదయం 9 గంటలకు కల్యాణ క్రతువు ప్రారంభం కాగా, 10 గంటల సమయంలో సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా మిథిలా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు. కల్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలిచిన తలంబ్రాలను దేవాలయ నిర్వాహకులు సిద్ధం చేశారు. సీతమ్మకు ధరింపజేసే మంగళసూత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మూడు పోగులు కలిగిన ఈ మంగళసూత్రంలో ఒకటి సీతమ్మ పుట్టింటి వారిది కాగా, మరొకటి అత్తగారింటి వారిది. మూడవ పోగును



భక్త రామదాసు తయారు చేయించారు. కల్యాణ ముహూర్త సమయం 12.02 నిమిషాలకు వేద పండితులు వేద మంత్రాల నడుమ జీలకర్ర బెల్లంను అద్దారు. ఆ తరువాత మాంగల్యధారణ మహోత్సవం కన్నుల పండుగలా జరిగింది. భక్తుల రామ నామ స్మరణతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. సీతారాముల కల్యాణ ఘట్టం 12.40 నిమిషాలకు వైభవంగా ముగిసింది. ఈ వేడుకను చూసేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వేసవి వేడిని సైతం లెక్కచేయకుండా భక్తులు తరలిరావడం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, సీతారాముల ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం తరపున ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అటు, ప్రతి సంవత్సరము టీటీడీ తరుపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తుంది. ఈ సందర్భంగా ముందుగా భద్రాచలం ఆలయం వద్దకు సతీసమేతంగా చేరుకున్న టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం టీటీడీ ఛైర్మన్ దంపతులు సీతారాముల కల్యాణంలో పాల్గొన్నారు.

## సామాన్యుడి ఇంట సన్నబియ్యంతో భోజనం చేసిన సీఎం రేవంత్ రెడ్డి



మొదటి పేజి తరువాయి

బూర్గంపాడు మండలంలో ఉన్న సారపాకలో పర్యటించారు. ఈ సందర్భంగా, ఆయన సన్నబియ్యం పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక వ్యక్తి ఇంటికి విచ్చేశారు. సన్నబియ్యంతో వండిన భోజనం చేశారు. వారి జీవన పరిస్థితులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ అనుభవంపై సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాలో స్పందించారు. పేదవాడి ఇంట కంచంలో సన్నబియ్యం... కళ్లల్లో ఆనందం... స్వయంగా రుచిచూశానని భావోద్వేగభరితంగా వివరించారు. సారపాకలో... స్వయంగా లబ్ధిదారుల ఇంట సహపంక్తి భోజనం చేసి పథకం అమలును స్వయంగా పరిశీలించానని వెల్లడించారు. అంతకు ముందు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలంలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆయన స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు.

# శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న ,,ఆకుల జయకుమార్,,




నార్పల మండల ( జనం రిపోర్టర్ ) : కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలోని శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) ముందుగా కాలనీవాసులు డప్పు వాయిద్యాలు బాణసంచా పేలుస్తూ కాలనీలోకి ఆహ్వానించి కోలాహాలంగా శ్రీరామనవమి ఉత్సవాలను ప్రారంభించారు అనంతరం స్వామివారిని దర్శించుకుని గ్రామం అంతా సుభిక్షంగా ఉండాలని పాడిపంటలతో కలకలాడాలని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# శ్రీ రామభక్త అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో పులిహెూర పానకం మజ్జిగ పంపిణీ





ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలోని భక్తుల సహకారంతో ఎటపాక మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ రామభక్త అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద సుమారు 2000 మంది భక్తులకు పులిహెూర పానకం మజ్జిగ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాటి చలపతిరావు, నక్క నరసింహారావు ,సరిహద్దు వెంకన్న, పాటి.సంపత్ కుమార్, బాచినేని శ్రీకాంత్, ముప్వ సందీప్, పాలడుగు నవీన్, కొర్రపాటి సాయి, దుద్దుకూరి.వినోద్, సద్దెనపు .సత్యనారాయణ,ముప్వ రామకృష్ణ, దాడి రామకృష్ణ, కొతుర్తి శ్రీకాంత్, దాడి రమేష్, బలుసు. బాబి, అనుకోజు ఆశిష్, దుద్దుకూరి.సాయి సాత్విక్, జక్కుల సందీప్, రాసాల బాలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



వేలేరుపాడు ( జనం రిపోర్టర్ ) : భారతీయ జనతా పార్టీ నలభై ఆరోవ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని వేలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి, బాలకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని మేడేపల్లి, కమ్మరిగూడెం, రుద్రమకోట గ్రామాలలో భారతీయ జనతా పార్టీ జండాను కార్యకర్తల మధ్యన ఎగుర వేశారు, ఈ సమావేశాన్ని ఉద్దేశించి బాలకృష్ణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ మొదట ఇద్దరు ఎంపీలు మాత్రమే గెలుపొందినా నిరుస్తాహ పడకుండా అటల్ బిహారి వాజ్ పాయ్ ఆధ్వర్యంలో దైర్యంగా ముందుకు నడిచిందని, కానీ ఈరోజు ప్రధానమంత్రి సారథ్యంలో అదే బీజేపీ రెండువందల నలభై సీట్లు సాధించి మూడో సారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు,మోదీ ప్రభుత్వం దేశానికి అనేక రకాలైన సేవలు అందిస్తుందని ఉత్తర్ ప్రదేశ్ లో రామజన్మ భూమి,ముష్కర మూకల మీద సర్జికల్ స్ట్రైక్, వందే భరత్ ఎక్స్ప్రెస్,నోట్ల రద్దు,ఇటీవల వక్ఫ్ బిల్లు,ప్రధాన్ మంత్రి జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి పల్లెటూరులో ప్రతి ఇంటికి కుళాయి,ప్రధానమంత్రి అవాస్ యోజన కార్యక్రమంలో పేద వారికి సొంత ఇంటి కలను నెరవేర్చారు,ముద్ర పథకం ప్రవేశబెట్టి చిన్న చిన్న వ్యాపారాలు చేసేవారికి చేదోడు నందించారు,ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, మేక్ ఇన్ ఇండియా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ఈ దేశ ప్రజలకు బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఈ పదిహేనేళ్లలో అందించారని, పోలవరానికి భారీ ఎత్తున నిధులు,అమరావతికి నిధులు, త్వరలో అమరావతికి మరోసారి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన కార్యక్రమానికి వస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సారె, బాబ్జి, తపన ప్రతినిధి బద్దుల శివరామ్ ప్రసాద్, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎనికేపల్లిలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిపిన నాయకులు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 6 చేవెళ్ల ( జనం రిపోర్టర్ ) : భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చేవెళ్ల మండలం 278 వ బూత్ ఎంకేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికొండ కరుణాకర్ గౌడ్ జండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండలం మాజి కార్యదర్శి మున్నూరు శ్రీకాంత్,రాజు, ప్రశాంత్,లింగం, శివకుమార్,వికాస్,ప్రవీణ్,రాజు,నరేష్, గౌరీశంకర్, భాస్కర్, కృష్ణమనోజ్, జయప్రకాశ్ రెడ్డి, శ్రీకర్ రెడ్డి, యశ్వంత్, చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## షాబాద్ మండలం లో ని పలు కార్యక్రమాలలో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ గారు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 6 షాబాద్ ( జనం రిపోర్టర్ ) : కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.... షాబాద్ పట్టణంలో నీ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహెూత్సవం లో పాల్గొన్నారు... సర్దార్ నగర్ గ్రామంలో శ్రీ కోదండ రామ ఆంజనేయ స్వామి దేవస్థానము లో శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవంలో పాల్గొన్నారు.... సీత రామ పురం గ్రామంలో రామాయలం దేవస్థానంలో ఘనంగా జరుగుతున్న రాముల వారి కళ్యాణా మహెూత్సవం లో పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి గారు, టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి గారు, జిల్లా జనరల్ సెక్రటరీ భార్గవ్ రామ్ గారు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు నరసింహులు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నర్సింలు , ,మేడి బావి బాలకృష్ణారెడ్డి యుువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిమండల అధ్యక్షులు సురేందర్ , మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యం , సీనియర్ నాయకులు పురంపల్లి యాదయ్య సీనియర్ నాయకులు తొంట రామ్ చందర్ , అంతరం మాజీ సర్పంచ్ బుచ్చాన్న , వార్డ్ మెంబర్ రాములు , దర్శన్ , నందు , వెను , కిరణ్ , చేవెళ్ళ మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ అశ్విని , , బోడం పాడు గ్రామ అధ్యక్షులు నవీన్ , సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....



## పోడారాళ్ల రవీంద్రాని పరామర్శించిన దివ్య సభ్య కమిటీ, సభ్యులు



శింగనమల నియోజకవర్గం ( జనం రిపోర్టర్ ) : బుక్కరాయసముద్రం మండలకేంద్రంలో ఆరోగ్యం సరిగా లేక చికత్స పొంది ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న పొడరాళ్ల రవీంద్ర ,ని వారి నివాసం కి వెళ్లి పరామర్శించిన శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , ఆలం నరసనాయుడు ,, టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప రామలింగారెడ్డి , మరియు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్ కుమార్,. నారాయణస్వామి,మాజీసర్పంచ్ లక్ష్మి నారాయణ, కేశన్న, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.





ఎటపాక ( జనం రిపోర్టర్ ) : భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సన్నిధికి అతి సమీపంలో ఉన్న పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయం వద్ద సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా భక్తుల కోలహాలాల మధ్య ఎంతో కన్నుల పండుగగా జరిగింది. అనంతరం వచ్చిన భక్తులందరూ కూడా తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసినటువంటి అన్నదాన కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుందురు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, ఆకుల శ్రీనివాసరావు, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, అన్నెం ఏడుకొండలు రెడ్డి, మోర్తాల రామిరెడ్డి %శ్రీ%జయచంద్రారెడ్డి చేకూరి రామ్మోహన్రావు, పుట్టి వెంకటయ్య, బారెడ్డి లక్ష్మారెడ్డి దామెర్ల రేవతి పోతు గుంట్ల బాలకృష్ణ, సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి సింగిరెడ్డి గోపి రెడ్డి దుద్దుకూరు శ్రీనివాసరావు పుట్టి శ్రీనివాసరావు విజ్జగిరి రవితేజ పంతాడి అంజి మరియు గ్రామంలోని పెద్దలు రామభక్తులు మరియు గ్రామస్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మానవసేవే మాధవసేవ

## కుమార్తె పుట్టినరోజు సందర్భంగా కిడ్నీ బాధితురాలికి సహాయం.



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ఏలేశ్వరం కు చెందిన రాము శ్రీను తన కుమార్తె భువనేశ్వరి పుట్టినరోజు పురస్కరించుకుని ధర్మవరం గ్రామానికి చెందిన కిడ్నీ బాధితురాలికి నగదు సహాయం అందించారు. రాము శ్రీను ఇప్పటికే 40 సార్లు రక్తదానం చేసి పలువురి మన్ననలను పొందాడు. గత కొంతకాలంగా ధర్మవరం కు చెందిన యువతి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ దాతల సహాయం కోసం ఎదురుచూస్తుందని తెలిసిన శ్రీను తన కుటుంబ సభ్యులతో వెళ్లి ఆమెకు పాలు పళ్ళ నగదు అందజేసారు. బాధిత యువతకి మంచి వైద్యం అందించాలని, నెల రోజులు పాటు వైద్యానికి అయ్యే ఖర్చు తాను బరిస్తానని భరోసా ఇచ్చారు. శ్రీను తో పాటు మరో కుమార్తె కీర్తన, కుమారుడు కార్తీక్ సాయి, ఎండి అధికార్, పంపన సూరిబాబు, కడలి సత్యనారాయణ ఉన్నారు

## ఆర్టీసీ డ్రైవర్ రమణను విధుల్లోకి తీసుకోవాలి

గ్యారేజీ సమస్యలను మరియు మహిళా ఉద్యోగుల సమస్యలను సైతం పరిష్కరించాలి. ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం రామకృష్ణజీ






ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ప్రత్తిపాడునియోజకవర్గం,ఏశ్వరం డిపో కి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఎస్. వి. రమణ పై విధించిన అక్రమ సస్పెన్షన్ కు నిరసనగా ఆర్టీసీ డిపో లోని కార్మిక సంఘాలు అన్నీ కలిసి చేస్తున్న నిరసన ఈరోజు 44వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గేట్ మీటింగ్లో ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎం. రామకృష్ణ మాట్లాడుతూ, అక్రమ సస్పెండ్ కి గురైన ,ఏలేశ్వరం డిపో కి సంబంధించిన డ్రైవర్ ఎస్ వి రమణ ను, ఏలేశ్వరం డిపో లోనే విధుల్లోకి తీసుకోవాలని, గ్యారేజీ కార్మికుల సమస్యలను, మరియు మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని,ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో,గత 44 రోజులుగా కార్మికులంతా ఎర్ర బ్యాడ్జీలు తగిలించుకొని, విధులకు హాజరవుతూ, ఆర్టీసీలోని అన్ని ఉద్యోగ సంఘాలలోని కార్మికులంతా కలిసి, నిరసన మరియు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారనీ.ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిరవధికంగా 35 రోజులుగా కొనసాగుతున్నాయని,1/2019 సర్కులర్ కచ్చితంగా అమలు చేసే వరకు ఉద్యమం ఆగదని, డ్రైవర్ ఎస్ వి రమణను సస్పెండ్ చేయడం సర్కులర్ కి విరుద్ధమని, రమణను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, లేనిచో సమస్య మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. ఈ విషయంలో ఆర్టీసీ లోని అన్ని సంఘాల కార్మికులంతా ఏకమై ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలుపుతూ, విధులకు హాజరై ఆందోళన చేస్తున్నామని, ఆర్టీసీ యాజమాన్యం లో స్పందన లేకపోవడం తో, జోన్ లోని అన్ని డిపోలలోని, అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చి, నిరసనలు తెలియజేస్తున్నారు అని అన్నారు. జి.ఎ. రాజు మరియు బి.ఎల్.వి. రమణ అనే డ్రైవర్లు 35 వ రోజు రిలే నిరాహార దీక్షను కొనసాగిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎన్ ఎం యు ఏ కార్యదర్శి కె. త్రిమూర్తులు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు బి. ఎం. కుమార్, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్. పి. రావు. పలువురు సభ్యులు అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## అమరచింత లో ఘనంగా బిజెపి ఆవిర్భావ వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షురాలు, మాజీ కౌన్సిలర్ డా".మంగ లావణ్య అంజన్, పాల్గొని బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన భారతీయ జనతా పార్టీ నిరుపేదలకు బడుగు బలహీన వర్గాలకు తోడుగా ఉంటూ వారి కోసమే కేంద్ర ప్రభుత్వం పథకాలు రూపొందిస్తుందని అన్నారు. బిజెపి లక్ష్యం అంత్యోదయ అని మాట్లాడారు, అందులోనే భాగంగా తెలంగాణ పాలమూరు ప్రాంతంలో వెనుకబడిన వాల్మీకులకు ఎస్టీ హెూదా ఇవ్వాలని ఎంపీడీకే అరుణ పార్లమెంటులో ప్రస్తావించడం దీనిలోని భాగమేనని ఆమె అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని ఆమె అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఐదు కిలోల సన్నబియ్యం పేదలను లక్ష్యంగా చేసుకొనే ఇలాంటి పథకాలు రూపొందిస్తుందని ఆమె ఉద్ఘాటించారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ఎం. రాజు,మరాటి అశోక్,నరాల నారాయణ,క్యామ భాస్కర్,వాసవి నర్సింలు గౌడ్, దుబాయ్ వెంకటేశ్వర రెడ్డి,విజయ్ యాదవ్,అర్జున్, వీద విష్ణు, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ఎస్ బిజెపిల పాసిస్ట్ విధానాలను వ్యతిరేకిద్దాం సిపిఐ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఏప్రిల్ 8న వనపర్తి లో జరుగు అఖిలభారత నిరసన దినాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు జిల్లా నాయకులు ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆత్మకూరు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ,ఈరోజు ఆత్మకూరు పట్టణంలో 8న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. దేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపిల ఆధ్వర్యంలో ఫాసిస్టు విధానాలు నిర్బంధంగా అమలవుతున్నాయి దీనివల్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయి దేశ కార్మిక వర్గ భద్రత కోసం మంచి వేతనం కోసం ట్రేడ్ యూనియన్ హక్కుల కోసం రైతుల గిట్టుబాటు ధర ఎంఎస్పి కోసం సమగ్ర వ్యవసాయ చట్టం అమలు కోసం కార్మికుల చట్టాల కోసం భూమిలేని పేదల రైతుల భూమి కోసం ఆదివాసి అటవీ హక్కుల కోసం జల్ జంగల్ అటవీ హక్కుల రచన కోసం ప పోరాడుతున్నారు ఉపాధి సామాజిక న్యాయం కోసం యువతరం సురక్షితమైన ఉపాధి కోసం విద్యార్థులు సార్వత్రిక ఉచిత లౌకిక శాస్త్రీయ విద్య కోసం మహిళల భద్రత సమానత్వం సరైన ప్రతిష్ట కోసం మహిళలు ఆందోళన నిర్వహిస్తున్నారు మైనార్టీలు ముఖ్యంగా ముస్లింలు జీవన భద్రత జీవనోపాధి కోసం రాష్ట్రాల సమైక్యవాదం కోసం చిన్న మధ్యతరహా వ్యాపారుల వారి అభివృద్ధి కోసం పోరాడుతున్నారు ఈ పరిస్థితుల్లో ఆర్ఎస్ఎస్ బిజెపి విహెచ్ పి బజరంగ్దళ్ పరివార 1773లో చనిపోయిన ఔరంగాజేబు సమాధి గొడవలు రేకెత్తించి అమాయక హిందూ ప్రజలను రెచ్చగొట్టి ఆకర్షించడానికి ప్రయత్నిస్తున్నాయి. మహారాష్ట్ర ప్రజల సమస్యలైనా రైతుల ఆత్మహత్యలు ఆర్థిక ఇబ్బందులు బలం నిరుద్యోగం ఆహార ధరల పెరుగుదల అనేక ఇతర సమస్యల నుండి దృష్టిని మళ్లించడానికి సాగు పరివార్ ఔరంగాజేబ్ సమాధిని కూల్చివేయాలని విధానాన్ని ఇచ్చింది బాబ్రీ మసీద్ వద్ద చేపట్టినట్టే హిందువుల సమాధి వద్ద కరసేవ చేస్తారు. అనేది వారి నినాదం ఈ మత విద్వేష, మత విభజన వ్యవహారమును ప్రతి అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్రంగా సాగిస్తూ ఆర్ఎస్ఎస్ బిజెపిలు సమాజాన్ని అత్యంత విషపూరితనం చేస్తూ ఓట్లు దండుకుని లౌకిక భారతను ధ్వంసం చేస్తుంది. ఫాసిస్ట్ ఆర్ఎస్ఎస్ బిజెపి భారతదేశంలోని ప్రతి మూలలో ఔరంగ సమాధి పేరుతో ఒక చోట మసీదు కింద మందిర్ ఉందని మరికొన్ని చోట్ల హెూలీ పండుగ సందర్భంగా చాలా చెట్ల తమ మత ఏజెండాను అమలు చేస్తుంది. ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రమాదకరమైన మత రాజకీయాలు ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ సంస్థలు ప్రజల ముఖ్యంగా శ్రమించే ప్రజల కనీస తక్షణ సమస్యలను కూడా పరిష్కారం చేయగల సమర్థత లేదు.అందువల్లనే మోడీ పాలన పూర్తిగా మత ధ్రువీకరణతో పాటు అన్ని వర్గాల ప్రజలపై ముఖ్యంగా కార్మిక వర్గం రైతులపై క్రమబద్ధంగా దాడి చేస్తుంది. సెప్టెంబర్ 2020లో మోడీ ప్రభుత్వం అప్పటికే ఉన్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు కార్మిక చట్టాలను ప్రవేశపెట్టింది కొత్త కార్మిక చట్టాలు కనీస వేతనాలను సకాలంలో చెల్లింపును సార్వత్రికం చేస్తాయి అవి కార్మికుల మృతి వర్ధతకు ప్రార్థన ఇస్తాయి మరి ఈ సంస్కరణలు మెరిగిన పని వాతావరణానికి దోహదం చేస్తాయి అని మోడీ అన్నారు కానీ నాలుగు కార్మికులను తలుచు చూస్తే నరేంద్ర మోడీ మాటలు జుమ్లా తప్ప మరొకటి కాదని నిర్ధారణకు రావచ్చు ప్రతి భారతీయుడికి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయల జమ గాలిలో కలిసిపోయిందని సర్వ విధితం ప్రస్తుతం కార్మిక చట్టాలలో మార్పులకు నిజమైన కారణం నరేంద్ర మోడీ ప్రకటన నుండి స్పష్టంగా గ్రహించవచ్చు ఈ కార్మిక సంస్కరణలు వ్యాపారాన్ని సౌలభ్యాన్ని అందిస్తాయి మరి ఆర్థిక వృద్ధి వేగాన్ని వేగవంతం చేస్తాయి సెప్టెంబర్ 20 కార్మిక చట్టాలలో సంస్కరణ కార్పొరేట్ల ప్రయోజనం కోసం మరియు కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంది ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం రైతులు విద్యార్థులు యువత మహిళలు మేధావులు ఆదివాసులు దళితులు మతా మరియు భాషా మైనార్టీలు అందరికి ఒక్కమాటలో చెప్పాలంటే హిందుత్వ పాసిస్టూ శక్తులచే అంచివేతకు దోపిడీకి గురి అవుతున్న అన్ని వర్గాల తరగతుల ప్రజానీకం దేశవ్యాప్తంగా మెరిటన్ ఉద్యమంలో బహిరంగంగా శక్తివంతంగా విధులకు రావాల్సిందిగా మేము విజ్ఞప్తి చేస్తున్నాం ఏప్రిల్ 8న జిల్లా కేంద్రాల్లో జరుగు నిరసన ప్రదర్శనను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాములు స్టీఫెన్ చెన్నయ్య పాల్గొన్నారు.

## : భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి..





ఏఐటీయూసీ. పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : అధునాతన భవనములు పై ఓవర్లు, డ్యామ్ నిర్మించడానికి నిర్మాణ కార్మికుడు ఎంతో అవసరమని అలాంటి భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏఐటీయూసీ పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆరేటి రామారావు అన్నారు. భవన నిర్మాణ కార్మికుడు ,పెయింటింగ్ వర్కర్ డక్కుమల రాంబాబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించచారు.అనంతరం ఆరేటి మాట్లాడుతూ రాంబాబు గత 8 సంవత్సరాలుగా పెయింటింగ్ కార్మికుడిగా పని చేస్తూ నేడు పెయింటింగ్ పనిచేస్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చనిపోవడం దురదృష్టకరమని అన్నారు. డక్కుమల్ల రాంబాబు ,( 28) అవివాహితుడు ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నుండి ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనకు మరణించిన రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి రోశయ్య అధ్యక్షత వహించగా పెయింటింగ్ యూనియన్ కార్యదర్శి హేబినేజర్ బాబు మాట్లాడుతూ భావన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని కార్మికులకు ఇవ్వాల్సిన ఆర్థిక సహాయాన్ని వెంటనే చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు డక్కుమళ్ళ మాణిక్యరావు, ఉపాధ్యక్షులు మాకాని పాండురంగారావు, సుధాకర్ షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## నార్పల లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం









నార్పల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలో శ్రీరామనవమి శుభసందర్భంగా పలు చోట్ల శ్రీరాముల వారి కళ్యాణం అత్యంత వైభవంపేతంగా జరిగింది. వాల్మీకి దేవాలయంలో వెలసిన శ్రీరాములవారి కళ్యాణంను బాలనాగి శంకర దంపతుల ఆధ్వర్యంలో పండితులు మాదుగుల రాఘవేంద్ర శర్మ నిర్వహింపగా, ఈ కల్యాణోత్సవానికి భక్తాదులు అధిక సంఖ్యలో రావడం విశేషం. అత్యంత ఆకర్షణీయంగా రాములోరి కళ్యాణం చైతన్య కాలనీలో వెలసిన సీతారాముల కళ్యాణంను అంగరంగవైభవంగా, అత్యంత ఆకర్షణీయంగా మాదుగుల రఘునాథ శర్మ మంత్రోచ్చారణతో నిర్వహించారు. ఈ కళ్యాణం ను సాకే పెద్దన్న కుటుంబ సభ్యులు చేపించడం గమనార్హం. అద్భుతంగా జరిగిన శ్రీరాములు వారి కల్యాణంశ్రీ తిక్క స్వామి ఆశ్రమంలో వెలసిన శ్రీరాముని దేవాలయంలో సీతారాముల కళ్యాణంను పండితులు సత్యనారాయణ శర్మ వేద మంత్రాలతో కన్నుల పండుగగా అత్యధిక భక్తజన సందోహం సమక్షంలో నిర్వహించారు. ఈ కళ్యాణం ను నార్పల సత్యనారాయణ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. ఈ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడం, వచ్చిన భక్తాదులందరికీ శ్రీరాములవారికి అత్యంత ప్రీతికరమైన పానకం, వడపప్పు వితరణ చేసారు. అనంతరం భక్తాదులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## తట్టేపల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడి మృతి చెందిన బార్వాద్ ముయుద్దీన్ సాబ్

### కుటుంబాన్ని పరామర్శించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : పెద్దముల్ ( జనం రిపోర్టర్ ) : పెద్దముల్ మండల పరిధిలోని తట్టెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బార్వాద్ మరియుద్దీన్ మరణించిన సందర్భంగా ఆదివారం ఉదయం వారి కుటుంబ సభ్యులను విమర్శించారు. ఆయన వారి కుటుంబ సభ్యులతో మరణించిన ముయుద్దీన్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.మహబూబ్ సాబ్, రహీం, సత్తార్, గని తదితరులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపిన, వారికి ఎల్ల వేళల్లో అండగా నిలుస్తానన్నరు.టీపీసీసీ ప్రచార కమిటీ కోఆర్డినేటర్ కరణం పురుషోత్తం రావు,నాయకులుజి నారాయణ గౌడ్, గేమియా నాయక్, కే .గోపాల్, ఖదీర్, మహబూబ్, బంటారం రహీం, ఏసప్ప, దేవప్ప, డైరెక్టర్ చంద్రప్ప, రమేష్, ఫరూక్, కొత్తపల్లి ముయోద్దీన్, బలిజ మల్లికార్జున్ వార్డు సభ్యుడు, రవీందర్,అయూబ్ ఖాన్, రఘు, భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

## బి జె పి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : కాకినాడ జిల్లా ప్రతిపాడు నియోజకవర్గ ఏలేశ్వరం రూరల్ మండలం యర్రవరం గ్రామంలో 45వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు చాలా ఘనంగా జరిగాయి. 57వ బూత్ అధ్యక్షులు గొడుగు నల్లబ్బాయి గారి చేతుల మీదగా జండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి. వెంకట్రావు ఏలేశ్వరం మండల అధ్యక్షుడు నీలి సురేష్ పూర్వ అధ్యక్షుడు కూరాకుల రాజా యువ మోర్చా అధ్యక్షులు గరికి.నాగు పార్టీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద కేంద్రం ఉచిత రేషన్ బియ్యం పంపిణీ



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : పేదలకు గత కొన్ని సంవత్సరాలుగా గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద కేంద్రం దేశవ్యాప్తంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తుందని బిజెపి మండల అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ డా" మంగ లావణ్య అన్నారు. ఆదివారం స్థానిక సీనియర్ బిజెపి నాయకులతో కలిసి ఆమె రేషన్ దుకాణాలను సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం పంపిణీ చేసే బియ్యానికి సంబంధించిన స్టిక్కర్లను దుకాణాలపై అతికించారు. అనంతరం పేదలకు ఉచిత రేషన్ బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఎం రాజు, నరాల నారాయణ, క్యామ భాస్కర్, మరాఠి అశోక్ కుమార్, విజయ్ యాదవ్, దుబాయి వెంకటేశ్వర్ రెడ్డి, మంగ అంజి తోపాటు పలువురు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ పట్నం మహేందర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : యాలాల్ ( జనం రిపోర్టర్ ) : యాలాల్ మండలంలోని జుంటుపల్లి లోని రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీత రాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పట్నం మహేందర్ రెడ్డి సీతారాముల కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర టీపీసీసీ ప్రచార



సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళా రవీందర్ , బీదర్ రాజశేఖర్ , బిర్కెట్ రఘు, భగవాన్, లేబర్ సెల్ కన్వీనర్ అయు ఖాన్, అగ్గనూరు సంకేత్, సిద్దు అయ్యా, శివానంద్ మడపతి, కాంతు మరియు తదితరులు పాల్గొన్నారు...

## చిత్రలేఖన పోటీలలో చిన్నారులు ప్రతిభ



రాజవొమ్మంగి, ఎప్రిల్ 6 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక శ్రీ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 12వ ఆల్ ఇండియా యూత్ అండ్ చిల్డ్రెన్స్ ఆర్ట్ కాంపిటీషన్లో నాలుగు బంగారు,నాలుగు వెండి పతకాలు సాధించారు.ఈ సందర్భంగా విజయవాడలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ వేదికగా బహుమతి ప్రదానోత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ వి రాజశేఖర్ బాబు,డ్రీమ్ ఆర్ట్ ఫౌండర్ డా. రమేష్ బాబు,జి సతీష్ లు పాల్గొని వారి చేతుల మీదుగా ఎస్ కే ఇస్సాక్ అహ్మద్,ఎం హిమాశ్రీ,టి హారిక,ఎస్ శ్రీమణికంఠ బంగారు పతకాలు పొందగా,బి జీవన్ దుర్గేంద్ర, యు వల్లిక శరణ్య,డి శృతి,జి అమృత వెండి పతకాలు అందజేసారు.ఈ పోటీలకు ఆంధ్ర,తెలంగాణ,చెన్నై, తిరువూరు,కోణంగి,గుంటూరు విజయవాడ,బందరు,రాజమండ్రి,నందిగామ,గొల్లపూడి,కుప్పం,మదనపల్లి, కస్తూరి భాయ్ పేట తదితర ప్రదేశాల నుండి విద్యార్దులు పాల్గొన్నారని ఈ పోటీలలో మన పాఠశాల విద్యార్థులు ప్రతిభని కనబరచి బంగారు,వెండి పథకాలను గెలుచుకోవడం గర్వంగా ఉందని డ్రాయింగ్ టీచర్ మిరియాల కొండబాబు అన్నారు.అనంతరం సభలో కొండబాబు సేవలను గుర్తించి గజమాలతో సత్కరించారని పాఠశాల సిబ్బంది తెలిపారు

## నార్పల లో జైశ్రీరామ్ నినాదంతో భారీ బైక్ ర్యాలీ



నార్పల ( జనం రిపోర్టర్ ) : శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని శ్రీరాముని రథయాత్ర కొరకు హిందువులందరూ నార్పల లోని శ్రీ తిక్క స్వామి ఆలయము నుండి పలు వీధుల గూండా జై శ్రీరామ్ అనే నినాదంతో అనంతపురం జిల్లాలోని జూనియర్ కళాశాల వరకు బైకు ర్యాలీని నార్పలకు చెందిన హిందువులు నిర్వహించారు. ఈ బైకు ర్యాలీలో అత్యధిక సంఖ్యలో హిందువులు పాల్గొనడం విశేషం. బైకు ర్యాలీకి వందలాది బైకులు జిల్లా కేంద్రానికి తరలి వెళ్లడం విశేషం. ఈ బైక్ ర్యాలీలో గవ్వల శివశంకర్, గండ్లూరి శ్రీధర్, తుంపెర నాగరాజు, టీచర్ నాగరాజు, టీచర్ శ్రీనివాసులు, యంగ్ ఇండియా నాగభూషణం, లక్ష్మీనారాయణ, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో రేషన్ బియ్యం పట్టివేత



రాజవొమ్మంగి, ఎప్రిల్ 6 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక నూకాలమ్మ తల్లి గుడి సమీపంలో ఆదివారం ముసిలిబాబు ఇంటి వద్ద అక్రమంగా నిల్వ చేసి11 బస్తాల్లో ఉంచిన 500 కేజీల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని రాజవొమ్మంగి తహశీల్దార్ ఎ సత్యనారాయణ తెలిపారు సదరు వ్యక్తిపై 6ఎ కేసు నమోదు చేసామని తెలిపారు ఈ కార్యక్రమంలో విఆర్ఓ సూర్యకాంతం,సిబ్బంది ఉన్నారు

## ఈర్లదిన్నెలో వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అపరిచిత మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో సీతారాముల కళ్యాణం శివ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం వైభవంగా జరిగింది. సీతారాముల కళ్యాణాన్ని వేద పండితులు వసంత చారి వేదమంత్రాల మధ్య నిర్వహించారు. ఉదయం 11 గంటల 40



నిమిషాలకు రాములవారు సీతమ్మ మెడలో తాళి కట్టారు. సీతారాములకు ముత్యాల తలంబ్రాలను పోశారు. గ్రామస్తుల సహకారంతో కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమకూర్చారు. కళ్యాణం అనంతరం మాజీ ఉపసర్పంచ్ ఊసిరెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహకులు శ్రీనివాస్ రెడ్డి చిన్న వెంకటయ్య గోవిందమ్మ చిన్న వెంకటమ్మ మేకల రామలక్ష్మి తో పాటు కళ్యాణంలో దంపతులు చుక్క మన్యపు రెడ్డి వెంకటమ్మ, మ్యకలి ఆంజనేయులు శాంతమ్మ, చుక్క రాజేష్ చుక్క చందన, సత్యనారాయణ సునందమ్మ, మోడీ శేఖర్ భారతి పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఐఐటి చుక్కా రామయ్య ట్రస్ట్ (పిపిటి)లో ఉచిత విద్య కొరకు దరఖాస్తులు ఆహ్వానం..!!

### సీహెచ్ వెంకట్ రత్నం అధ్యక్షుడు టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ..!!




Venkat Rathnam Chintal

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఐఐటి చుక్కా రామయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రగతి ప్రోగ్రెసివ్ ట్రస్ట్ (పి పి టి) ప్రగతి నగర్ (కూకట్ పల్లి) హైదారాబాద్ లో 5,6,7 తరగతులలో ప్రవేశం కొరకు ఈ నెల 24వ తేదీన ప్రభుత్వ పాఠశాలల్లో 2024-25 విద్య సంవత్సరం లో 4,5,6, తరగతులలో చదువుతున్న నీరు పేద విద్యార్థులకు 2025 - 2026 విద్య సం.లో 5,6,7 తరగతుల నుండి పై తరగతులలో ఉచిత విద్య పొందుటకు ప్రవేశ పరీక్ష టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు కొరకు ఆన్లైన్లో7 ద్వారా చివరి తేదీ ఏప్రిల్ 18 లోపు దరఖాస్తు చేసుకొవాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటరత్నం, రాములు కోరారు.ఐఐటి చుక్కా రామయ్య పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ వారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రతిభా వంతులైన గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించే లక్ష్యంతో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేసున్నమని దానిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4, 5 ,6 తరగతి విద్యార్థులు అర్హత పరీక్ష రాసి 5, 6 ,7 తరగతులలో ప్రవేశం పొందుతారు.దీనికోసం 80 మార్కులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుంది. తెలుగు గణితం ఆంగ్లము మరియు పరిసరాల విజ్ఞానం నుండి ప్రశ్నలు ఇవ్వబడతాయి. ఒక్కొక్క సబ్జెక్టుకు 20 మార్కుల చొప్పున మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు మరియు ఒక్క మాటలో జవాబు రూపంలో ప్రశ్నలు ఉంటాయి. ఈ పరీక్షలో అర్హత పొందిన విద్యార్థులకు వారి ప్రవేశం పొందిన తరగతి నుండి డిగ్రీ,ఇంజనీరింగ్,యం.బీ.బి.యస్, ఐఎఎస్, ఐపిఎస్ ,ఆపై విద్య వరకు ఉచిత హాస్టల్ ప్రవేశంతో కూడిన ఉచిత విద్యను అందజేస్తారు. గ్రామీణ నిరుపేదలు మరియు తల్లిదండ్రులు లేని,తండ్రిగానీ,తల్లిగానీలేని,నిరుపేదవిద్యార్థులుఅర్హులు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.వివరాలకు వికారాబాద్ సిహెచ్ వెంకటరత్నం 94404 83015తాండూర్ ఎండి సలీం 96521 80819కొడంగల్ కృష్ణవేణి 98495 85729పరిగి రాములు 9491676672ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆయన అన్నారు.

## హసన్ పర్తిలో భారతీయ జనతాపార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హసన్పర్తి మెయిన్ సెంటర్ లో పార్టీ జెండా ఆవిష్కరించి వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవ శుభాకాంక్షలు తెలిపారు.భారతీయ జనతా పార్టీఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది.పార్టీకి కార్యకర్తలే పునాదులు జనసంఘ్ నుంచి జనతా పార్టీగా ఆ తర్వాత భారతీయ జనతా పార్టీగా అవతరించింది. ఇంత గొప్ప విజయం సాధించామంటే ఎందరో నాయకులు కార్యకర్తల కృషి ఫలితమే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారుహసన్ పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో 1వ,66వ డివిజన్ బూత్ లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి,రైల్వే కోడ్ మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు, ఓబిసి మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు గంట సత్యం, చేకిలం రాజేశ్వరరావు, దాది మధుసూదన్, పెద్దమ్మ శ్రీనివాస్,శీలం బిక్షపతి,దాది మధుసూదన్,ఆర్మీ శ్రీనివాస్,వేల్పుల మహేందర్, పెద్దమ్మ కుమారస్వామి, ఇమ్మడి కరుణాకర్, మారం కుమారస్వామి,మారం రాజేష్, నంద రవితేజ,భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న ఆకుల విజయ్ కుమార్ (బాబు)



నార్పల(జనం రిపోర్టర్) :మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ కాలనీలోని సీతారాముల ఆలయంలో ఆదివారం జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ (బాబు) పాల్గొన్నారు. ఆయనకు కాలనీవాసులు డప్పులు వాయిద్యాలతో, బాణసంచా పేలుస్తూ కాలనీలోకి ఆహ్వానించారు. కోలాహలంగా శ్రీరామనవమి ఉత్సవాలను ప్రారంభించారు అనంతరం రాములవారిని దర్శించుకొని, గ్రామ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడిపంటలతో కలకలాడాలని దేవున్ని ప్రార్థించినట్లు ఆకుల విజయ్ కుమార్ బాబు తెలిపారు. అనంతరం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఆలయ కమిటీ వారు ఆకుల విజయకుమార్ బాబుని శాలువాతో సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



చొప్పదండి, (జనం రిపోర్టర్) :చొప్పదండి లో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ మండల అధ్యక్షుడు కడారి గంగరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ గారు అహర్నిశలు కృషి చేశారన్నారు. పేరొందిన స్వతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తురి మహేష్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గంగరాజు,ప్రధాన కార్యదర్శి అరవింద్,ఉద్యోగులు అంజయ్య,దినకర్,రత్నం, తిరుపతి,శేఖర్,రాములు, హన్మంతు,ఈశ్వర్,అనిల్, రిటైర్డు ఎమ్ ఈ ఓ రాజా మల్లయ్య, రాజాలింగం,మాజీకౌన్సిలర్ మహేష్,దండే కృష్ణ,మాజీ ఎంపీటీసీ రత్నం,కనకయ్య,డేవిడ్,అనిల్,రాజయ్య,అంజయ్య,,నర్సింగరావు,శ్రీనివాస్, లచ్చయ్య,చంద్రయ్య,హరీష్,అశోక్,సురేందర్,లక్ష్మణ్, యుగేందర్,శ్రవణ్,నరేష్ రావన్,శ్రీనాథ్,రామారావు,లి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## : రాములోరి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి,(జనం రిపోర్టర్) :కలియుగ దైవం శ్రీ రాములోరి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆకాంక్షించారు.ఈ మేరకు ఆదివారం పట్టణంలోని రామాలయంలో, మండల లోని చిట్యాలపల్లి గ్రామంలో సీతారాముల కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.శ్రీరాముడి కరుణ కటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని ఆ శ్రీ రాముణ్ణి వేడుకుంటూ మొక్కుకున్నట్టు ఛైర్మెన్ ప్రకటలో తెలిపారు.వెంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు,పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# రామగుండం ఎన్టిపిసి ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యాలయం లో

**జనరల్ బాడీ సమావేశం....ఈ సమావేశం లో ట్రాక్టర్ డ్రైవర్లకు నెలకు 24 వేల వేతనం, ఇతర అలవెన్స్ లు ఇవ్వాలని తీర్మానం...ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు చిలక శంకర్.....**



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 06. ఎన్టిపిసి రామగుండం ఏరియా మోటార్ వర్కర్స్ యూనియన్ ఆఫీసులో ట్రాక్టర్ డ్రైవర్ల అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు చిలక శంకర్ హాజరై మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో రోజు రోజుకు నిత్య అవసర సరుకులు పెరిగిపోయి సామాన్య ప్రజలు జీవించలేనటువంటి పరిస్థితికి నెట్టబడుతున్నారు. అందులో భాగంగానే రామగుండం ఏరియా మోటార్ ట్రాక్టర్ డ్రైవర్ల అసోసియేషన్ లో పనిచేస్తున్న డ్రైవర్లు కూడా ఉన్నారు. ఈ యొక్క డ్రైవర్లు రోజు ఉదయాన్నే వెళ్లి సాయంకాలం వరకు డాక్టర్ పైన ఎండ, వాన అనకుండా పని చేస్తే వారికి వచ్చే జీతం దేనికి కూడా సరిపోక రోజురోజుకు పెరుగుతున్న ధరలకు నిత్యవసర సరుకులు కొనలేక, ఇంటి అద్దెలు కట్టలేక పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక, ఇంకా అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.ఇట్టి కార్మికులకు సంబంధిత ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ ద్వారా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వీరి యొక్క జీతాలు పెంచడం జరుగుతుంది. ప్రస్తుతం వీళ్ళ జీతాలు 15100 మాత్రమే ఉన్నాయి. ఈ జీతాలతో వీరి కుటుంబాన్ని పోషించుకోవడం అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి కార్మికులకు గవర్నమెంట్ ఒక ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని వీరి కుటుంబాలకు సరిపోయే విధంగా ఒక జీవోని విడుదల చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అలాగే ఇట్టి కార్మికుల జీత భత్యాలు పెంచే ప్రక్రియలో భాగంగా ఈనెల 30వ. తారీకు వరకు ఈ అగ్రిమెంట్ కాల పరిమితి అయిపోతుందన్నారు .అందుకోసం మళ్లీ జీతాలు పెంచుకోవాలని ఉద్దేశంతో ఒక డిమాండ్ నోటీసు సంబంధిత ట్రాక్టర్ యజమానులకు ఇవ్వాలని తీర్మానించనైనది.



### డిమాండ్స్..

1.ప్రతి కార్మికునికి నెలకు 24 వేల వేతనం ఇవ్వాలని, 2. ప్రతి కార్మికునికి సంవత్సరానికి ఒక జత యూనిఫామ్ 5000 విలువగలవి, ఒక్క రైన్ కోటు, ఒక వాముకోటు, ఒక్క జత షూ, హెల్మెట్, అలాగే చట్టపరమైన బోనస్, లీవులు, సర్వీస్ పే , 5 రిన్ సబ్బులు, 5 లై బాయ్ సభ్యులు, 1 ఒక తువాల, అలాగే పని ప్రదేశంలో ఏదైనా ప్రమాదం జరిగిన ఎడల పట్టి ప్రమాదానికి పూర్తిస్థాయి చికిత్స అందించి, అట్టి పీరియడ్ కు వేతనం చెల్లించాలి,దీని తో పాటు తదితర విశాలపై డిమాండ్ నోటీసు ఇవ్వాలని తీర్మానించడం అయినది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు, గుండు రాజన్న, బి కొమరన్న, తో పాటు డ్రైవర్ అసోసియేషన్ కమిటీ ఎ మురళి, బి శ్రీనివాస్, సురేష్, తిరుపతి, జునుక స్వామి, సంజీవ్, రమేష్, లతోపాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

## షాబాద్ మండలం లో ని పలు కార్యక్రమాలలో పాల్గొన్న చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి : షాబాద్ (జనం రిపోర్టర్) :కొమర బండ గ్రామంలో శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... షాబాద్ పట్టణంలో నీ శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు...సర్దార్ నగర్ గ్రామంలో శ్రీ కోదండ రామ ఆంజనేయ స్వామి దేవస్థానము లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు...సీత రామ పురం గ్రామంలో రామాయలం దేవస్థానంలో ఘనంగా జరుగుతున్న రాముల వారి కళ్యాణా మహోత్సవం లో పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి , జిల్లా జనరల్ సెక్రటరీ భార్గవ్ రామ్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు నరసింహులు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ నర్సింలు ,మేడి బావి బాలకృష్ణారెడ్డియువజన కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిమండల అధ్యక్షులు సురేందర్ , మన్మర్రి మాజీ సర్పంచ్ సత్యం , సీనియర్ నాయకులు పురంపల్లి యాదయ్య, సీనియర్ నాయకులు తొంట రామ్ చందర్ , అంతరం మాజీ సర్పంచ్ బుచ్చాన్న , వార్డ్ మెంబర్ రాములు , దర్శన్ , నందు , వెను , కిరణ్ , చేవెళ్ళ మహిళా కాంగ్రెస్ ఏ బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ అశ్విని , , బోడం పాడు గ్రామ అధ్యక్షులు నవీన్ , సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు....

## సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు విసం సురేందర్ రెడ్డి



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :అంబాలరోడ్డులోనిఅంజనే యస్వామి ఆలయంలో సీత రాముల కళ్యాణం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఆలయ చైర్మన్ పెద్దమ్మ రాజయ్య అర్చకులు గురుమూర్తి బద్రీనాథ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం కనుల పండుగగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ ఆరేల్లి వెంకటస్వామి, మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, దేవసేన డైరెక్టర్లు కనపర్తి రాజు, పెద్దమ్మ సురేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దమ్మ నరసింహా రాములు, పత్తిపాక అరుణ్, మాజీ ఎంపిటిసి తాళ్లపల్లి కుమార్ స్వామి,ఎడెల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జనసేన సిద్ధాంతాలు ప్రజల్లోనికి.... పార్టీ బలోపేతం దిశగా అడుగులు క్షేత్రస్థాయిలో జనసేన జెండా ఆవిష్కరణలు

రేపల్లె, (జనం రిపోర్టర్) :జనసేన పార్టీని గ్రామస్థాయిలో ప్రజలకు చేరువ చేసి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించినట్లు జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదే వెంకటేశ్వరరావు అన్నారు. జనసేన పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన జెండా దిమ్మెల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. పట్టణంలోని అంకమ్మ చెట్టు వద్ద నుండి 10వ వార్డు అక్కడ నుండి పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. 2, 4, 8, 9,10వ వార్డుల్లో జెండా దిమ్మెలను ఆవిష్కరించి, ఆయా వార్డులకు సంబంధించిన అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు జనసైనికులు అవిశ్రాంతంగా పని చేయాలని కోరారు. రాబోయే పురపాలక సంఘ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి వార్డుపై జనసేన పార్టీ అధిపత్యం కొనసాగేలా ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని సూచించారు. వార్డులో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా పార్టీ శ్రేణులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కులాలను కలిపే ఆలోచనా విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయం, భాషలను గౌరవించే సాంప్రదాయం జనసేన పార్టీ సిద్ధాంతాలన్నారు. సంస్కృతులను కాపాడే సమాజం కోసం పనిచేయాలన్నారు. ప్రాంతీయతను విస్మరించని జాతీయవాదం, అవినీతిపై రాజీలేని పోరాటం ప్రతి కార్యకర్త అలవర్చుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి ప్రస్థానం జనసేన పార్టీ ముఖ్య సిద్ధాంతాలు అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. కార్యకర్తలు నాయకులు సమన్వయంతో వ్యవహరించి పార్టీ బలోపేతామే ఆశయంగా పనిచేయాలన్నారు. భవిష్యత్తులో జనసేన పార్టీకి అన్ని సామాజిక వర్గాల నుంచి ప్రత్యేక ఓటు బ్యాంకు సాధించే దిశగా జనసైనికులు పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కమతం సాంబశివరావు, చందు సాంబశివరావు మలిశెట్టి సాయి, లీగల్ సెల్ నాయకులు మెండు సుబ్బారావు, వెంకట గిరిదర్, తదితరులు పాల్గొన్నారు

## అనంతగిరి దేవాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమివేడుకలు.!!

## శ్రీ అనంతగిరి పద్మనాభ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం దేవాలయ ధర్మకర్త డా:ఎన్.పద్మనాభం.!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: అనంతగిరి (జనం రిపోర్టర్) : అనంతగిరిలో దేవాలయం ఆవరణలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు కళ్యాణ వేడుకలను తిలకించేందుకు భారీగా తరలివచ్చిన భక్తులుశ్రీ సీతారాముల కళ్యాణం పురస్కరించుకొని వికారాబాద్ జిల్లా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో శ్రీరాముడు కళ్యాణం అంగరంగా వైభవంగా నిర్వహించారు. శ్రీరాముడు కళ్యాణం పద్మనాభం ధర్మకర్త మరియు కార్యనిర్వహణ అధికారి టి.నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం ఆవరణలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుక ని నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు



చేశారు. అనంతరం ఈవో టి.నరేందర్ మాట్లాడుతూ.. శ్రీరామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవం భక్తి పరవశతతో నిండిన వేడుక అని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీరామ నామ స్మరణ చేస్తూ భక్తి పారవశ్యంతో పరవశిస్తారని అభిప్రాయపడ్డారు.

# ఆర్థికఇబ్బందుల వల్ల రైతు ఆత్మ హత్య :



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి శంకర్ పల్లి (జనం రిపోర్టర్) :శంకరపల్లి మండలంలోని చిన్న శంకరపల్లి గ్రామానికి చెందిన బద్ధం హన్మంత రెడ్డి పందురంగా రెడ్డి వయస్సు 48 సంవత్సరాలు గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ సబ్యులతో గొడవ పడుతున్నాడని , ఇదే విషయంలో భార్య మరియు కొడుకులతో గోడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయాదని, మళ్ళీ ఇంటికి రాలేదని కనపడటం లేదని తేదీ 04.04.2025 న అతని భార్య బద్ధం అనిత ఫిర్యాదు మేరకు శంకరపల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఈ రోజు ఉదయం అందాజ 08 గంటలకు స్థానికుల సమాచారం మేరకు బద్ధం హన్మంత రెడ్డి చిన్న శంకరపల్లిలోని తన స్వంత వ్యవసాయ భూమిలో మృతునిగా పడి ఉన్నదని తెలిసి, పోలీస్ వారు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృత దేహాన్ని వారి కుటుంబ సబ్యుల మరియు ఇతరుల సమక్షంలోనే పంచనామా నిర్వహించి పోస్ట్ మార్టం కి చేవెళ్ళ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించతమైనది. మృతుడి కుటుంబ సబ్యులు, బందువులు మరియు ఇతరుల సమాచారం మేరకు బద్ధం హన్మంత రెడ్డి ఆర్థిక కారణాల వల్ల ఆత్మహత్య చేసుకొని చని పోయినాదని తెలుస్తున్నది. సరైన మరణ కారణం పోస్ట్ మార్టం తదుపరి నివేదిక ద్వారా తెలుసుకొని దర్యాప్తు చేస్తామని శంకరపల్లి సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు 1. అరవింద్ రెడ్డి (23) 2. ప్రణీత రెడ్డి (21).

# పెదకాకాని మండలంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



పెదకాకాని(జనం రిపోర్టర్) :పెదకాకాని మండలంలో అన్ని గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు ఉదయం నుంచే రామాలయాలకు వెళ్లి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి ఉత్సవం సందర్భంగా అన్ని అన్ని రామాలయాలను సుందరంగా అలంకరించడం జరిగింది. కొన్ని రామాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వాహకులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మడకశిర (జనం రిపోర్టర్) :పట్టణంలోని సుకన్యా ఆసుపత్రి ఆవరణంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాముల చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజాలు నిర్వహించారు అనంతరం బిజెపి జెండా ఆవిష్కరించారు 1980 ఏప్రిల్ 6 తేదీన దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజపేయి అధ్యక్షతన ఆవిర్భవించిన భారతీయ జనతా పార్టీ అప్పటినుంచి ఇప్పటివరకు ఎదురైన ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని నేడు భారతదేశంలో అధికారంలో ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన అనేక పథకాలు పై వివరించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇన్చార్జ్ కె ఆర్ వి గుప్తా కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెలవాయి నాగరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు సి ఎల్ లెంకప్ప,మార్కెట్ యార్డ్ జిల్లా కన్వీనర్ సుబ్బారాయుడు, డాక్టర్ మారుతి ప్రసాద్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మఠం లక్ష్మీనారాయణ, పట్టణ ఉపాధ్యక్షులు భాను దాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు నారాయణప్ప, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి అంపన్న బూత్ అధ్యక్షులు ప్రకాష్ నరసింహప్ప,నారాయణప్ప,ఈరే గౌడ్, ఆంజనేయులు నడవాలి నారాయణప్ప,రాజప్ప,భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు శ్రీరామనవమి ఈసందర్భంగా పానకం పెసరపప్పు పంచిపెట్టారు

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో అంబేద్కర్ విగ్రహ తొలగింపు పై వెనక్కి తగ్గిన రామగుండం అధికార యంత్రాంగం....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 06. రామగుండం పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి లో భాగంగా మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ విగ్రహాన్ని తొలిగించే ప్రతిపాదనలు ఉన్నాయని, విగ్రహాన్ని తొలగించకుండా చర్యలు తీసుకోవాలని, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ దృష్టికి గోదావరిఖని కి చెందిన దళిత సంఘం నాయకులు తీసుకువెళ్లారు.దీంతో వెంటనే స్పందించిన ఎంపీ వంశీ కృష్ణ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎట్టి పరిస్థితుల్లో తొలగించవద్దని, మార్చి28న. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు స్వయంగా ఎంపి వంశీ కృష్ణ లేఖ ద్వారా తెలిపారు.దీంతో స్పందించిన జిల్లా అధికార యంత్రాంగం అంబేద్కర్ విగ్రహం తొలగించబోమని అధికారులు స్పష్టం చేశారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహం తొలిగింపు ఉండదని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహెూత్సవం






రేపల్లె, (జనం రిపోర్టర్) :పట్టణంలోని పెద్ద పూర్వక మార్కెట్ వద్ద నూతనంగా పునర్నిర్మాణం జరిపిన శ్రీ సిద్ధి విగ్నేశ్వర స్వామి దేవాలయం వద్ద తొలి శ్రీరామనమే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆదివారం శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కళ్యాణం మహెూత్సవం కౌన్సిలర్ ఆగిశెట్టి భార్గవి నాగరాజుల కుమార్తె అల్లుడు చేత పూజా కార్యక్రమాలను నిర్వహించారు సీతారాముల కళ్యాణం మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది సీతారాముల కళ్యాణం మహెూత్సవం చూడటానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు తీర్థ ప్రసాదాలను సేకరించారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు భక్తులుపాల్గొన్నారు

# అంతర్గాం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణ మహెూత్సవం....

## - వేద బ్రాహ్మణులు అనుదీప్ శర్మ....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 06. అంతర్గాం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ మహెూత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు అనుదీప్ శర్మ మాట్లాడుతూ... ప్రతి ఏటా కొలిచే సీతారాముల కళ్యాణం మండలంలోని ప్రతి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలిసి, తెలుగు సాంప్రదాయంగా ఈ పండుగను నిర్వహించుకోవడం జరిగింది. దీనిలో భాగంగానే సీతారాముల దయాకృప, ప్రేమ కటాక్షాలు ప్రతి ఒక్కరి కుటుంబం పైన ఉండాలని, సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణం జరిపించి ప్రతి ఒక్కరి కుటుంబం పై ఆ సీతారాముల ఆశీర్వాదాలు కలిగి ఉండేలా ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని వేద బ్రాహ్మణులు అనుదీప్ శర్మ తెలపడం జరిగింది. ఈ సీతారాముల కళ్యాణానికి టిబిఎస్ అంతర్గంలో అంతర్గం తాహిశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ దంపతులు పట్టు వస్త్రాలు, పూజ సామాగ్రి అందజేయడం జరిగింది. అలాగే అన్నదాన కార్యక్రమం ఆంగోతు సూరి నాయక్- లక్ష్మీ దంపతులు, వారి కుటుంబ సభ్యులు కళ్యాణంకు వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ పూజా కార్యక్రమంలో అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ దంపతులు, అన్నదాతలు ఆంగోత్ సూరి నాయక్ కుటుంబ సభ్యులు, మాజీ జెడ్పిటిసి అయోధ్య సింగ్ ఠాకూర్, రామగుండం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడ్డీ తిరుపతి గౌడ్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పానగంటి సత్యనారాయణ, పోలీస్ శాఖ రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి. ప్రవీణ్ కుమార్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగేవెంకటస్వామి, వివిధ పార్టీల సంబంధిత నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుక్కునూరులో ఘనంగా భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



## బీజేపీ ఫర్ వికసిత్ భారత్

కుక్కునూరు :(జనం రిపోర్టర్) :ముందు దేశం-తర్వాత పార్టీ-చివరికి నేను. అన్న ఆలోచనతో భారత మాత సేవలో తరిస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మద్దతు దారులకు ముందుగా భారతీయ జనతా పార్టీ 46వ వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలను తెలిపిన నూతన మండల అధ్యక్షులు,భారతీయ జనతా పార్టీ 46 వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఆ పార్టీ నూతన మండలాధ్యక్షులు కే వి ఎన్ దొర కుక్కునూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్నా జండా దిమ్మ వద్ద బీజేపీ జండాను ఎగురవేశారు,ఈ కార్యక్రమంలో నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి వెంకట దొర మాట్లాడుతూ 2014 నుండి బీజేపీ విజయ పరంపర కొనసాగుతూ వస్తుందని దానికి కారణం దేశంలోని బీజేపీ కార్యకర్తలు ఒక ఎత్తు ఐతే ప్రధాన మంత్రి మోదీ మరో ఎత్తు అని అన్నారు, బీజేపీ అధికారంలోకి వచ్చి అనేక రకాలైన ప్రజా ఉపయోగకర పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు, విభజిత ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి కొరకు నిధులు మంజూరు, పోలవరం ప్రాజెక్ట్ కి భారీగా నిధులు విడుదల, అంతరాష్ట్ర రహదారుల అభివృద్ధి, రైతుల కొరకు పీ ఎమ్ కిసాన్,వందే భారత్ ఎక్స్ప్రెస్ రైలు, భారత పౌరుల రక్షణ కొరకు సర్జికల్ స్ట్రైక్, స్వదేశీ పరిజ్ఞానానికి పదును పెట్టేందుకు మేక్ ఇన్ ఇండియా, ఉత్తరప్రదేశ్ లోని రామజన్మ భూమి, ఇటీవల వక్ఫ్ బోర్డు బిల్లు సవరణ, ప్రతి సంవత్సరం తప్పకుండా కేంద్ర ప్రభుత్వాల ఉద్యోగ నోటిఫికేషన్లు ఇలా అనేక రకాల పథకాలను బీజేపీ ప్రవేశపెట్టిందన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు తూము,వెంకటేశ్వరరావు, దుద్దుకూరి, కృష్ణార్జునరావు, వేముల, శేషగిరి, బొక్క, ప్రవీణ్ మొదలైన వారు పాల్గొన్నారు.



# మంత్రి నాదెండ్ల కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొండిశెట్టి ప్రవీణ్

నార్పల(జనం రిపోర్టర్) :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు జనసేనపార్టీ శింగనమల నియోజకవర్గ నాయకులు కొండిశెట్టి ప్రవీణ్ కుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రామగుండం కార్పొరేషన్ 25వ. డివిజన్లో సన్నబియ్యం పథకం ప్రారంభించిన మనాలి ఠాకూర్....



రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:ఏప్రిల్ 06. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 25వ. డివిజన్లో జరిగిన సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు వారి సతీమణి, ప్రజాసేవలో చురుకైన పాత్ర పోషిస్తున్న మనాలి ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, "పేదలకు నాణ్యమైన ఆహార ధాన్యాన్ని అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాన్ని మెరుగుపరచాలనే లక్ష్యంతో, ఈ పథకం రూపొందించబడింది. రామగుండం ప్రజల సంక్షేమమే మా ప్రాధాన్యత, ప్రతి కుటుంబానికి ఈ పథకం ద్వారా మేలు చేకూరాలని ఆశిస్తున్నాను అని అన్నారు.కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పలువురు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై,



పథకం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. సన్నబియ్యం పంపిణీ ఏర్పాట్లు సజావుగా జరిగేలా అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేస్తున్నారు.ఇదే కార్యక్రమంలో, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు మనాలి ఠాకూర్ హామీ ఇచ్చారు. అనంతరం వారు ప్రజలతో మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలలో విశ్వాసం పెరిగిందని, ప్రభుత్వం తీసుకుంటున్న సంక్షేమ చర్యలు నిజంగా వారి జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి



నిజాంపట్నం, (జనం రిపోర్టర్) : రొయ్యల చెరువు దగ్గర రిపేర్ లో ఉన్న ఫ్యానును బాగు చేసేందుకు ఫ్యాన్ దగ్గర దూకు వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాంపట్నం మండలం పామర్తి గ్రామంలో



ఆదివారం జరిగింది. ఎస్సై కందుల తిరుపతిరావు తెలిపిన వివరాల ప్రకారం నిజాంపట్నం మండలంలోని పామర్తి గ్రామంలో కర్లపాలెం మండలం పెదపులుగు వారి పాలెం కు చెందిన అక్కల శ్రీనివాసరెడ్డికి చెరువు ఉంది ఆ చెరువుకి సంబంధించిన ఫ్యాను రిపేరులో ఉండటం వలన ఆదివారం శ్రీనివాసరెడ్డి చెరువు దగ్గర ఉన్న ఫ్యానును పరిశీలించబోగా ప్రమాదవశాత్తు అతను కరెంటు షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న నిజాంపట్నం ఎస్సై తిరుపతిరావు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలుగు చేశారు.

# ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు మరియు భారీ రథయాత్ర



గుంటూరు (జనం రిపోర్టర్) : ఆదివారం ఉదయం బృందావన్ గార్డెన్ నుంచి భారీ రథయాత్ర లో పాల్గొన్న శ్రీరాముని భక్తులు సుమారుగా70000 మంది పైన భక్తులు పాల్గొని భారీ రథయాత్రను లక్ష్మీపురం శంకర్ విలాస్ మీదగా ఎస్సీ కాలేజ్ ఉమెన్స్ కాలేజీ పక్కగా నా సెంటర్ నుండి బస్టాండ్ మీదగా పాత బస్టాండ్ మార్కెట్ మరియు సంపత్ నగర్ వరకు ర్యాలీ కొనసాగింది ఈ ర్యాలీలో జైశ్రీరామ్ అంటూ నినాదాలతో హెూరెత్తెక్కించిన శ్రీరాముని భక్తజనం ఒక ప్రక్కన గుంటూరు చుట్టుపక్కల మెయిన్ సెంటర్లో అలంకరణలతో తోరణాలు కట్టి కాషాయం చేసినటువంటి కూడలి వద్ద ఈ రథయాత్ర ఆపుకుంటూ ముందుకు సాగుతున్న తరుణంలో భారీ బందోబస్తు మధ్య పోలీసులు విధి నిర్వహణ భాగంగా ఈ రథయాత్రను విజయవంతంగా ముగించడం జరిగింది ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమైన ఈ రథయాత్ర మధ్య మధ్యలో టెంట్లు ఏర్పాటు చేసి సేవా దృక్పథం కలిగినటువంటి కొన్ని చారిటబుల్ ట్రస్టులు కొన్ని స్వచ్ఛంద సంస్థలు భక్తజనానికి పానకం వడపప్పు మజ్జిగ మంచినీరు ఇలా అనేక విధాలుగా భక్తులకు అసౌకర్యం కలిగించకుండా వారి ఆధ్వర్యంలో సహాయ సహకారాలతో ఈ భారీ రథయాత్ర సాగుతూ వచ్చింది ఆ క్రమంలోనే నా సెంటర్లో అనేక సచన సంస్థలు మరియు ముఖ్యంగా వాసవి క్లబ్ గుంటూరు సిటీ వారి ఆధ్వర్యంలో సమోసాలు మజ్జిగ మంచినీళ్లు పానకం వడపప్పు వచ్చిన భక్తులకు ప్రతి ఒక్కరికి వారు అందించడం జరిగింది అంతేకాకుండా ఈ యాత్రను తులసి సంస్థలు అధినేతల పాల్గొని వారి పిలుపుమేరకు శ్రీరామ భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలోవాసవి క్లబ్ గుంటూరు సిటీ. ప్రెసిడెంట్. సోము రవికుమార్. సెక్రెటరీ. ఊటుకూరు శ్రీనివాసరావు. ట్రెజరర్ . వనమా జగమో జగన్మోహన్రావు. డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్. గుంటూరు వెంకటేష్. డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్. ఏలూరి వెంకటేశ్వరరావు. జోన్ చైర్పర్సన్. మేడారం నాగారాజేంద్రప్రసాద్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్. కాకుమాను సత్యనారాయణ. కాసుల గురునాధ రావు. రంగా మురళి కృష్ణ గారు. దేడ్ల హరినాథ్ బాబు. అమరాబాల. న్యాయ శ్యాంసుందర్. తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్.....



రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 06. పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, తక్కలపల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించిన శ్రీ రామనవమి వేడుకల్లో రామగుండం శాసనసభ్యులు మఖాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భక్తి శ్రద్ధలతో కూడిన ఈ వేడుకలు గ్రామస్థుల ఉత్సాహభరిత హాజరుతో విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ నవమి పురస్కరించుకొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాముని జీవితం ఆదర్శంగా మారాలని, ధర్మాన్ని కాపాడే విధంగా ప్రతి ఒక్కరూ నడవాలని ఆయన ఉద్ఘాటించారు. నైతిక విలువలు, ధర్మం, నిజాయితీకి



ప్రతీకగా శ్రీరాముడు నిలిచారని గుర్తుచేశారు.బసంత్ నగర్, తక్కలపల్లి గ్రామాల్లో నిర్వహించిన పల్లకీ సేవ, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజల మనసులను హత్తుకున్నాయి. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన గ్రామ ప్రజలకు, యువతకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు.ప్రత్యేకంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పండుగలు సామాజిక సమైక్యతకు చిహ్నాలుగా నిలుస్తాయని, యువత పూర్వీకుల సంస్కృతిని, సాంప్రదాయాలను కాపాడుతూ ముందుకు సాగాలనే సందేశం" ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో పలువురు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సమాఖ్యలు భక్తులు భారీగా పాల్గొన్నారు.

# కోదండ రాముని శోభాయాత్ర



ఏలేశ్వరం, (జనం రిపోర్టర్) : ఏలేశ్వరంలో శ్రీరామనవమి పురస్కరించుకుని ఆదివారం రామభక్తులు పెద్ద ఎత్తున శోభాయాత్ర నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నాయకులు గట్టు వెంకటరమణ, హైందవ సమాజం నాయకులు మెలిపాక నాగేంద్ర ల ఆధ్వర్యంలో రామభక్తులు పెద్ద ఎత్తున ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. స్థానిక లింగంపర్తి రోడ్డు సత్తెమ్మ తల్లి గుడి నుండి ప్రారంభమైన శోభాయాత్ర లింగంపర్తి నుంచి వారి పేట మీదుగా అంబేద్కర్ నగర్ రామాలయం,దిబ్బల పాలెం రామాలయం వద్దకు చేరు కుంది . దెబ్బల పాలెం రామాలయం వద్ద గోన అప్పలరాజు ఆధ్వర్యంలో మహిళలు శోభాయాత్రకు మంగళహారతి ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం పల్లపీది రామాలయం మీదుగా నెయిలి పేట రామాలయం, పైడి మల్లమ్మ గుడి వీధి రామాలయం నుండి లింగవరం కాలనీ చేరింది. ఈ శోభాయాత్రలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రామనామ సంకీర్తనలు చేశారు. కాషాయం జండాలు జైశ్రీరామ్ నినాదాలతో నగరమంతా మార్మోగింది ఈ కార్యక్రమంలో గొల్లపల్లి త్రినాథ్, పెచ్చెట్టి కృష్ణ, నూకల సుబ్రమణ్యం, స్వర్ణ పూడి శ్రీనివాసరావు, పాబోలు వెంకటేశ్వర్లు, ముచ్చర్ల రమేష్, తదితరులు నాయకత్వం వహించగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇలుగురాళ్ల శివకుమార్ ఆధ్వర్యంలో45వ. బిజెపి ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణ....

రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 06. భారతీయ జనతా పార్టీ 45వ. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జనగామ గ్రామంలో 64, 67 బూతు అధ్యక్షులు ఇలుగురాళ్ల శివకుమార్ ఆధ్వర్యంలో..45వ. ఆవిర్భావ దినోత్సవా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బల్మూరి అమరేందర్రావు, భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంటు కో కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, మొదట భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి, భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అఖండ భారత్ స్థాపనే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి నరేంద్ర మోడీ నేతృతంలో గతంలో సామాన్య ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి అనేక సంస్కరణను రూపుమాపి, 370 ఆర్టికల్ రద్దుచేసి కాశ్మీర్ ను స్వయం ప్రతిపత్తి నుండి విముక్తి కల్పించి, ఈ దేశంలో కాశ్మీర్ కూడా అంతర్భాగమే ఒక దేశంలో ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని, శ్యాంప్రసాద్వీకరణ కలలను నెరవేర్చడం జరిగింది. బిజెపి అంటే ముస్లిం వ్యతిరేక పార్టీ అని కుహనా లౌకికవాదులు చేస్తున్నటువంటి విమర్శలకు చెంపపెట్టుగా త్రిపుల్ తలాక్ చట్టాన్ని తీసుకొచ్చి






దేశంలోని అనేక పేద ముస్లిం మహిళలకు అందరికీ ఈరోజు వారి కళ్ళలో ఆనందాన్ని చూడడం జరుగుతుంది. గత 500 సంవత్సరాలుగా అయోధ్యలో రామ మందిరం నిర్మాణం సవాలుగా మారిన సందర్భంలో అటు ముస్లింలకు గాని, ఇటు హిందువులకు గాని ఏ విధమైనటువంటి నష్టం జరగకుండా దేశంలో అత్యున్నత మైనటువంటి న్యాయస్థాన సుప్రీంకోర్టు ద్వారా రామాలయ నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. దేశ ప్రజలందరూ గర్వించదగ్గ విషయం అదేవిధంగా అట్టడుగు వర్గాల ప్రజలందరికీ అందుబాటులో ఉండేటువంటి చందన్ యోజన ఆవాస యోజనము కావచ్చు పేద ప్రజలకు మూడు పూటలా భోజనం చేయాలని, ఉచిత రేషన్ బియ్యం పథకము ఎన్నో పథకాలను చేపట్టడం జరిగింది. పార్టీ సిద్ధాంతం అయినటువంటి అంతియోదయ సిద్ధాంతాన్ని పురస్కరించుకొని దేశంలో అట్టడుగుల ఉన్నటువంటి ఎస్టీ జాతి నుండి ద్రౌపది ముర్మను రాష్ట్రపతిగా, దళితులైన రామ్నాథ్ కోవింద్ రాష్ట్రపతి చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీ ది, కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో దాదాపుగా అధిక సంఖ్యలో బడుగు బలహీన వర్గాలు కేంద్ర మంత్రులుగా గవర్నర్గా అనేక నామినేటెడ్ పోస్టులు ఇవాళ కొనసాగడం జరుగుతుంది. అదేవిధంగా ఈ దేశంలో వోక్స్ చట్టాన్ని మొన్న జరిగినటువంటి పార్లమెంటు సమావేశాల్లో రద్దుచేసి దేశంలో ఉన్నటువంటి పేద ముస్లిం వర్గాల అందరికీ అందరూ అభివృద్ధి చెందాలని ఆశయంతో, నిరుపేద ముస్లిం మహిళల కోసం ఆ చట్టాన్ని రద్దుచేసి వారందరికీ చట్టం ద్వారా వచ్చేటువంటి నిధులందరి పేదవారికి అందుబాటు చెందాలని, ఆ చట్టాన్ని కూడా రద్దు చేయడం జరిగింది.అదేవిధంగా కేంద్రంలో ఏ విధంగా అయితే అధికారంలోకి వచ్చిందో తెలంగాణ రాష్ట్రంలో కూడా రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని దానికి నిదర్శనమే మొన్న జరిగిన రెండు ఎమ్మెల్సీ ఎలక్షన్లో భారతీయ జనతా పార్టీ గెలుపే నిదర్శనమని, దాని కోసమే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై దేశం కోసం ధర్మం కోసం నిర్విరామంగా శ్రమించి,ఈ తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారులకు వచ్చే విధంగా శ్రమించాలని వారు పిలుపునివ్వడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జనగాం మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, మామిడి వీరేశం, వంగ రవి, 67, 64 బూత్ అధ్యక్షులు గుండబోయిన గట్టయ్య, బీమా సుధీర్, రాజు, రవి, వెంకటేష్, బండారి శ్యామ్, అధిక సంఖ్యలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నార్పల లో ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట



నార్పల(జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని క్రొత్త బ్రిడ్జ్ దగ్గర వాల్మీకి విగ్రహ ప్రతిష్టను శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ఆదివారం నాడు ఘనంగా ప్రతిష్టింప చేశారు. ఈ విగ్రహ ప్రతిష్టకు వాల్మీకి కులస్తులు, ఇతర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొనటం విశేషం. వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి వాల్మీకి కులస్తులు ధన్యవాదములు తెలిపారు. అలాగే విగ్రహం ప్రతిష్టాపన కోసం స్థలం ఇచ్చినటువంటి ప్రభుత్వ అధికారులకు, గ్రామ ప్రజలకు వాల్మీకులు ధన్యవాదాలు తెలిపారు. వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వాల్మీకులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డా. ప్రవీణ్ పగడాల మృతి కి నిరసనగా భారీ ర్యాలీ.



పొన్నూరు (జనం రిపోర్టర్) : డాక్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా ఆదివారం పొన్నూరు-నిడుబ్రోలు పాస్టర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలో భారీ ర్యాలీ ప్రదర్శన జరిగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన సభలో మాల మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై గళమెత్తి ఆరోపించిన మాజీ ఎంపీ హర్ష కుమార్ పై ప్రభుత్వం కేసులు బనాయించడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. డాక్టర్ ప్రవీణ్ ప్రగడాల సాధారణ మృతి అయితే ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించాలని నాన్చుడిదరణ ఎందుకని ఆయన ప్రశ్నించారు. రెండు వారాలు గడుస్తున్న ప్రభుత్వం ఇంతవరకు మృతిపై నిజనిర్ధారణ వేయకపోవడం దారుణమని ఆరోపించారు. డాక్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. నవీన్ పగడాల మృతి పై విచారించి రాష్ట్ర ప్రజలకు ,క్రైస్తవ సమాజానికి సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. వివిధ సంఘాల పాస్టర్లు మాట్లాడుతూ డాక్టర్ ప్రవీణ్ ప్రగడాల మృతి పై ప్రభుత్వం త్వరగా నీగ్గు తేల్చి దోషులను శిక్షించాలని సభలో కోరారు. వుయ్ వాంట్ జస్టిస్, న్యాయం జరగాలి ప్రవీణ్ పగడాల కుటుంబానికి, దాడులు ఆపాలి క్రిస్టియన్ల పై అంటూ నినాదాలు చేశారు.

## శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మేడిపల్లి 3వ డివిజన్ ప్రజల కు శుభాకాంక్షలు తెలియచేసిన ఎన్టిపిసి ఎస్ ఐ ఉదయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ 3వ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్....





రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:ఏప్రిల్ 06. రామగుండం కార్పొరేషన్ 3వ. డివిజన్ పరిధిలో మేడిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని,ఆదివారం స్థానిక ఆలయాలలో వైభవంగా నిర్వహించిన, శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, రామగుండం నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలందరికీ శ్రీరామనవమి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయకుమార్ డివిజన్ అధ్యక్షులు మల్లేష్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మామిడాల రాజేశం, యూత్ కాంగ్రెస్ నాయకులు జూల అవినాష్ , ప్రశాంత్ , గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలోనే సమృద్ధి ఆరోగ్యం. డాక్టర్ జోస్ మేరీ..









పొన్నూరు ( జనం రిపోర్టర్):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని లార్డ్స్ ఐ కేర్ సెంటర్లో ఆదివారం డాక్టర్ జోస్ మేరీ (ఇగ్నోటింగ్ మైండ్స్ హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం) ఆరోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవిత ప్రమాణంలో నిత్యం ఎదుర్కొంటున్న ఉపకాయం చక్కెర వ్యాధి, రక్త పోటు, థైరాయిడ్, కీళ్ల నొప్పులు ,గర్భసంచి సమస్యలు ,రోగనిరోధక శక్తి తగ్గటం, గ్యాస్, త్రేపులు ,మలబద్ధకం వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం ఇంటిలోనే తీసుకువటం వలన రోగాలు దరి చేరవని సూచించారు. నిత్యం తీసుకుంటున్న ఆహారంలో నియమ నిబంధనలు తీసుకోవలసిన సమతుల్యత ఆహారం వివిధ విధానాలపై వీడియోల ద్వారా వివరించారు. సదస్సులో డాక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ వయసుకు సంబంధము లేకుండా హార్ట్ ఎటాక్ ఈరోజుల్లో సర్వసాధారణమయ్యాయని దానిని నివారించేందుకు తీసుకోవలసిన పలు సూచనలు జాగ్రత్తగా వివరించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాధాన్యత గా ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. వివిధ రోగాలు దరిచేరకుండా తీసుకోవలసిన నియమాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ ఐ కేర్ సెంటర్ డాక్టర్ జ్ఞాన సుందర రావు ప్రజలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



నందలూరు, ( జనం రిపోర్టర్):మండలంలోని ఎగువ కుమ్మరిపల్లి గ్రామంలో ఉన్న రామాలయంలో కొలువైన శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం నాడు రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సొంత గ్రామంలో ప్రతి ఏడాది శ్రీ రామ నవమి రోజున ఎంతో ఘనంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం అభిషేకము తదుపరి ఉదయం 10 గంటల నుంచి 11 గంటల లోపల అర్చకుల వేదమంత్రాల మధ్య భక్తులకు కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం కార్యక్రమాలు ఎంతో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన గ్రామ ప్రజలకు, చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన భక్తులు స్వామి వారి కళ్యాణం కనులారా చూసి ఆనందం వ్యక్తం చేశారు. అలాగే కళ్యాణ్ మహోత్సవాన్ని విచ్చేసిన భక్తులకు మరియు రాజంపేట ప్రజలకు యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. రాత్రి శ్రీ సీతారాముల గ్రామోత్సవం వైభోగంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





## పొన్నూరులో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం.





పొన్నూరు ఏప్రిల్ 6. జనం రిపోర్టర్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పొన్నూరు మండలంలోని కసుకర్రు గ్రామంలో ఆ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. 1980 జనసంఘ నుండి బిజెపి పార్టీ గా ఆవిర్భవించి కొలుత పార్లమెంటును రెండు సీట్లుగా ఉన్న బిజెపి పార్టీ అంచలంచెలుగా ఎదిగి 300 సీట్లు సాధించిన ఘనత భారతదేశంలో బిజెపి పార్టీ దేనిని వారు పేర్కొన్నారు. బిజెపి రథసారథి నరేంద్ర మోడీ నాయకత్వంలో నవభారత నిర్మాణం అంచలంచెలుగా రూపాంతరం చెందుతుందని అన్నారు. ప్రపంచంలో మూడవ స్థానంలో ఉన్న భారత్ రానున్న 10 ఏళ్లలో ఒకటవ స్థానం అభివృద్ధిలో ముందంజలో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆరే వెంకట్రావు, రైతు నాయకులు పోలా సుబ్రహ్మణ్యం, ఓబిసి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గంజేరుపల్లి సాంబశివరావు, జిల్లా ఓబీసీ సెక్రటరీ కటారి ప్రసాద్, జి మధుసూదనరావు వడ్రాణం శేషగిరి, బిజెపి మండల ఉపాధ్యక్షుడు అమరావతి సుబ్రహ్మణ్యం, రైతు నాయకులు దాసరి వెంకట నాగేశ్వరరావు సిహెచ్ గుప్తా పలువురు పాల్గొన్నారు.

## జయగిరి గ్రామంలో అంగ రంగ వైభవంగా శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణం





హసన్ పర్తి మండలం( జనం రిపోర్టర్): హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామం జయగిరిలో లో ఈరోజు అంగరంగ వైభోగంగా సీతారాముల కళ్యాణ వేడుకలను గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పల్లె దయాకర్ కోమల, ఇంటి వద్ద నుండి డోలు సన్నాయిలతో సీతారాముల దేవుళ్ళ విగ్రహాలను ఊరేగింపుగా గ్రామంలోని హనుమాన్ టెంపుల్ వద్ద కళ్యాణ మండపానికి తీసుకువచ్చి అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణాన్ని పురోహితులు వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని గ్రామస్తుల సహకారంతో హనుమాన్ భక్తుల సహకారంతో గ్రామంలోని దాతల సహకారంతో కనుల పండుగగా కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు ఈ కార్యక్రమంలో వల్లాల జగన్ సరిత దంపతులు, హనుమాన్ భక్తులు, గ్రామ దాతలు,గ్రామస్తులు, కలిసి కనుల పండుగగా ఈ కార్యక్రమాన్ని జరిపించారు

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం... 49వ. డివిజన్‌లో మరియు సన్న బియ్యం పథకానికి శుభారంభం...

- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్..



రామగుండం:( జనం రిపోర్టర్):రామగుండం:ఏప్రిల్ 06. 49వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సన ఫక్రుద్దీన్ తో కలిసి రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 49వ. డివిజన్లో ఆదివారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఘనంగా ప్రారంభించారు.పేద ప్రజల ఆహార భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని ప్రజల దాకా చేరవేసేందుకు, మరింత సమర్థవంతంగా అమలు చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధులు కృషి చేస్తుండడం అభినందనీయం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మహిళలు, పెద్దలు రాజ్ ఠాకూర్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఠాకూర్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమమే మా కుటుంబానికి ప్రధాన ధ్యేయం. రాజ్ ఠాకూర్ మార్గదర్శనంలో రామగుండం నియోజకవర్గ ప్రజల అభ్యున్నతికి ప్రతి స్థాయిలో కృషి చేస్తాం అని తెలిపారు.కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, స్థానిక నాయకులు, వాలంటీర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చూడడమే మా బాధ్యత అని మనాలి ఠాకూర్ హామీ ఇచ్చారు



EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com